వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 28, మార్చి 2025 | 16 పేజీలు



## రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



16లో.. పంప్‌హౌస్ మోటార్ల ప్రారంభకార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు

# రోహిణి పై ఉదాసీనత ఎందుకో..?




గతంలో ఎన్నో సంఘటనలు..
సీఎం ఆర్ ఎఫ్ బిల్లు లో అవినీతి ఆరోపణలు..
ఫేక్ బిల్లులపై సి.ఐ.డి దర్యాప్తు..
యాక్షన్ తీసుకోక పోవడానికి కారణాలపై ఆరా..
వివరణకు రెండు రోజులే గడువు..
ఒక్క రోజు ఆలస్యంగా నోటీసు సర్వ్...
మెడికల్ అధికారుల తీరుపై అస్పష్టత..

హన్మకొండ బ్యూరో, మార్చి 27. ప్రభాతవార్త: హన్మకొండ జిల్లా కేంద్రంలో రోహిణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పై అధికారుల ఉదాసీనత ఎందుకో అని అనుమానాలకు కేంద్ర బిందువు అయ్యింది.గతంలో రోహిణిపై ఎన్నో ఆరోపణలు. ఇప్పుడు సి ఎం ఆర్ ఎఫ్ ఫేక్ బిల్లుల విషయంలో సి ఐ డి దర్యాప్తు మమ్మురం చేసింది. రోహిణి ఆసుపత్రి పై యాక్షన్ తీసుకోక పోవడానికి కారణాల పై ఆరా తీస్తున్నారు. ఈ నెల 25నాడు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కు నోటీస్ సర్వ్ చేయడం జరిగింది. కేవలం రెండు రోజుల్లో వివరణ కోరగా ఇక్కడ డి ఎం హెచ్ ఓ ఒకరోజు ఆలస్యంగా నోటీసు సర్వ్ చేయడం జరిగింది. అసలు గురువారం వివరణ ఇవ్వాలని నోటీసు లో ఉండగా, నోటీసు జారీ ఆలస్యం కావడం తో శుక్రవారానికి జరిగింది. దీంతో మెడికల్ అధికారుల తీరుపై అస్పష్టత, అనుమానాలు నెలకొన్నాయి.మొదటి నుండి రోహిణికి అధికారులు కొమ్ము కాస్తున్నారు అని విమర్శలు ఉన్నాయి. అది నిజం కాకుండా ఇప్పుడైనా సరియైన విధంగా రిపోర్ట్ అధికారులకు అంద జేయాలి అని నగర ప్రజలు కోరుకొంటున్నారు.

2 లో..



2 లో..

# పుట్టగొడుగుల్లా మెడికల(కి)ల్ షాపులు

గోడలపైనే సర్టిఫికేట్లు ఎక్కడున్నారో పార్మసిస్టులు?
కనీస అర్హతలు లేని, ఫార్మసిస్టులు కానివారు మందుల విక్రయాలు
కాలం చెల్లిన మందులు సైతం విక్రయాలు
ధరల పట్టికకు గ్రహణం పట్టించి దోపిడికి శ్రీకారం
డిస్కౌంట్‌ల పేరుతో దోపిడి ఆట..
జిల్లాలో కన్పించని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల ఉనికి
కంపెనీలు ఫ్రీగా ఇచ్చే షాంపిల్ ఔషదాలు సైతం అధిక దరల్లో విక్రయాలు
కంపెనీలు, మెడికల్ షాపులిచ్చే మాముల్ల మత్తులో ఔషద నియంత్రణ అధికారులు
ఇది జిల్లాలో మెడికల్ షాపుల తీరు

నెల్లికుదురు, మార్చి 28, ప్రభాతవార్త: మనిషి ప్రాణానికి వెల కట్టలేము, ప్రాణానికి మించింది లేదు, అందుకే మనిషి ప్రాణానికి ఇచ్చిన ప్రాముఖ్యత మరేదానికి ఇవ్వడు, అందుకు రోగం ప్రాణం మీదికి వచ్చిందంటే అది ఎంతైనా ఫరావలేదు.. ఎంత ఖర్చైనా ఫరవాలేదు అంటాడు తప్ప, ఈ మెడిసిన్‌కు ఇంతా అవుతుందా..! అంతవుతుందా..? అనే అలోచనకు పొనేపొడు. సరిగ్గా ఇక్కడే మెడికల్..

# దొంతికి మంత్రి పదవి దక్కేనా.?



రాజకీయ నిబద్దతకు నిదర్శనం దొంతి
ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకునిగా గుర్తింపు
రాష్ట్రంలో ఉత్తమ్, భట్టి, జానారెడ్డిల సమకాలికుడిగా పేరు
మంత్రి పదవికి దొంతి అన్ని విధాలా అర్హుడే

నర్సంపేట,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాలనే కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మంత్రి పదవి కేటాయిస్తారనే ఉహగానాలు వస్తున్న నేపథ్యంలో...

2లో..

# భర్త యాదిలో కంటతడి పెట్టిన సీతక్క

## ఘనంగా కుంజ రాము 20వ వర్ధంతి సభ

కొత్తగూడ, ప్రభాత వార్త : అమరుడు మా ఊళ్లో మా రాజ్యం అని నినదించి ఆదివాసి భవిష్యత్తు తరాల కోసం జల్.. జంగల్.. జమీన్ ఉద్యమస్ఫూర్తితో కుంజ రాము పోరాట బాట అమరుడు అయ్యాడని,ఆయన ఆశ సాధన కోసం ఉద్యమించాలని విమలక్క అన్నారు. గురువారం మండలంలోని మొండ్రాయి గూడెం గ్రామపంచాయతీ లోని మోకాళ్ళపల్లి గ్రామంలో మంత్రి సీతక్క భర్త అయిన కుంజ రాము వర్ధంతి సభ నిర్వహించిన ఆదివాసి సంఘాలకు ఆయన ఉద్యమ సహచరులకు పేరుపేరునా ధన్యవాదాలు మంత్రి సీతక్క తెలిపారు.



2లో..

# పుట్టగొడుగుల్లా మెడిక(కి)ల్ షాపులు

మొదటిపేజీ తరువాయి

మాఫియాతో మెడికల్ షాపులు వారి ఇష్టానుసారంగా ధరలను వేస్తూ, అనంతరం అందులోనుండి కొంత డిస్కౌంట్ ఇస్తున్నట్లు చేస్తు రోగి మందులకోసం వచ్చి డాక్టర్ల ప్రిస్కిప్షన్లు దానికి అనుగుణంగా మెడికల్ షాపులో మందుల విక్రయాలలో పీల్చి పిప్పిచేస్తున్నాయని, ఇక ప్రవేట్ అస్పత్రుల్లోనైతే డాక్టర్ వారే, మెడికల్ షాపు వారే అనే రీతిలో అస్పత్రికి వచ్చిన రోగి నుండి డబ్బులు గుంజెందుకు అది జ్వరమా, దగ్గు, కాలు నొప్పా, పట్టినొప్పా అని అలా తెలుసుకునే లోపే వివిద రకాల సంభందంలేని పరీక్షల పేరుతో పరీక్షలకు వసులు చేసె ఫీజులతో రోగులు బెంబెలెత్తడం జరుగుతుందని పలువురు ఆవేదనతోపాటు అందోళన వ్యకం చేస్తున్నారు.

**పుట్టగొడుగుల్లా 'మెడిక(కి)ల్ షాపులు' శీర్తికతో 'ప్రభాతవార్త' ప్రత్యేక కథనం....**

మహబాద్ జిల్లా కేంద్రంతోపాటు తొర్రూరు, మరిపెడ లాంటి జిల్లాలోని పెద్దపెద్ద పట్టణాలు, జిల్లాలోని మండల కేంద్రాలు, పల్లెలు, చివరకు తండాల్లో సైతం పుట్టగొడుగుల్లా 'మెడిక(కి)ల్ షాపులు' పుట్టుకొస్తున్నాయి, ఈ మందుల దుఖాన్లలలో అడ్డగోలుగా మెడికల్ దందాలు కొనసాగుతున్నాయి. కొద్దొగొప్పొ పక్కన బెడితే ఎక్కువ శాతం ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి పైసలు దండుకునే పనిలో బాగంగా మెడికల్ షాపుల పార్మసిస్టులు కానీ, మెడికల్‌కు సంబందంలేని (గోడలపైన్నే సర్టీఫికేట్లు..ఎక్కడున్నారో పార్మసిస్టులు) మందులకు తమ ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తు రోగులను వసులు చేస్తున్నారనేది అక్షరాల నిజమని పలువురు వాపోతున్నారు. ఫార్మసిస్టులు కాని మెడికల్ షాపు వినియోగదారులు ఇచ్చే మందులకు రోగులకేమైనా అయితే బాద్యులేవ్వరని, ఈ విషయంలో జిల్లాలోగాని మండలంలోని డ్రగ్ ఇన్సిపెక్టర్ల తనిఖీలేవని, వారి తనిఖీలు ఉంటే పుట్టగొడుగుల్లా ఇలా అర్హతలేకున్నా మెడికల్ షాపులు ఏలా ఏర్పడుతాయని అధికారుల పనితీరును ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**(గోడలపైన్నే సర్టీఫికేట్లు కాకుండా మెడికల్‌షాపుల్లో సర్టీఫికేట్లున్న వారే నిర్వహించాలి :**

ప్రభుత్వం పరంగా గుర్తింపు పొందిన మెడికల్ షాపుల్లో పార్మషీ సర్టీఫికేట్టు ఉన్నవారే మందులు విక్రయించేలా చర్యలు తీసుకుకోవాలని, ప్రాణాలు పొసే ఔషద వ్యాపారంలో ఔషదాలకు సంబందం లేని వారు ఎవ్వరివో సర్టీఫికేట్లు పెట్టుకుని విక్రయించేవారిపై చర్యలు తీసుకోవాలని, మెడికల్ షాపుల్లో అధికధరలకు మందుల విక్రయాలని నిలువరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలి**

మెడికల్ మాటున సాగుతున్న ఆర్థిక దందాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పార్మసిస్టుల సర్టీఫికేట్లు కిరాయికి ఇచ్చుకుని ఎక్కడో ఉంటున్న వారిపై చర్యలు తీసుకుని, నఖిలీలు కాకుండా నిజమైన ఫార్మసిస్టులు మెడికల్ షాపులు నిర్వహించి ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని, ఔషద నియంత్రణ అధికారులు నఖిలీ మెడికల్‌సాపులను గుర్తించి సీజ్ చేయాలని, మందుల విక్రయాలతోపాటు మెడికల్‌షాపుల నిర్వాహాణ బాద్యులపై నిఘా ఏర్పాటు చేసి, ప్రజలకు భరోసా కల్పించాలని ఔషద వినియోగదారులు కోరుకుంటున్నారు.

# రోహిణి పై ఉదాసీనత ఎందుకో..?

మొదటిపేజీ తరువాయి

**గతంలో.. ఫైర్ ఆక్సిడెంట్...**

గతంలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగి కొన్ని రోజులు ఆసుపత్రి మూతపడ్డ సంఘటన ఉంది. కాలం గడిచిన మందుల అమ్మకం.. ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులు అమ్మిన దాఖలాలు ఉన్నాయి. అప్పుడు మెడికల్ అధికారుల సానుకూలంగా ఉన్నారు. ఆసుపత్రి పర్మిషన్ విషయం లో ఎన్నో విమర్శలు ఉన్నాయి. అన్నిటికి పూచీకత్తు తో తోసివేస్తూ ఆసుపత్రి నడుస్తున్నది.

**రోహిణి ఆసుపత్రి వివరణ కోరగా..**

**హన్మకొండ డి.ఏం.హెచ్.ఓ**

సి ఎం ఆర్ ఎఫ్ ఫేక్ బిల్లుల విషయంలో రోహిణి ఆసుపత్రి కి నోటీస్ సర్వ్ చేయడం జరిగింది అని హన్మకొండ డి.ఏం.హెచ్.ఓ అల్లెం అప్పయ్య తెలిపారు. వారి వివరణ వెంటనే అధికారుల దృష్టి కి తీసుక పోతున్నట్లు తెలిపారు.

# భర్త యాదిలో కంటతడి పెట్టిన మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

కుంజ రాము స్థూపం వద్ద మంత్రి సీతక్క తోపాటు తన కుమారుడు కుంజ సూర్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి సీతక్క, విమలక్కలు మాట్లాడుతూ 17 సంవత్సరాల వయసులోనే కుంజా రాము ఉద్యమ బాట పట్టారూ చివరి వరకు ప్రజల కోసమే పరితపించారన్నారు. విప్లవోద్యమంలో విభేదాలు వచ్చి ఎర్రజెండా వదిలి ఆకు పచ్చ జెండా పట్టిన రాము... ఎర్రజెండా వెలుగులోనే పోరాటాలు చేశారు. చివరి శ్వాస వరకు ఆదివాసీలు పేదలు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించారు. విప్లవోద్యమంలో ఆయన నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను అన్నారు. రాము నేర్పిన విలువలతో నైతిక తతో ప్రజల కోసం పనిచేస్తున్నాను అన్నారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న ప్రజల కష్టాలు తెలుసు శ్రమను గౌరవించడం తెలుసు..అందుకే ప్రజల కోసమే పనిచేయాలి అన్న సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నాను, ఎవరికి అన్యాయం చేయొద్దు అన్న రాము మాటలే మాకు స్ఫూర్తి



అందరికీ న్యాయం జరగాలి అన్న ఆయన పోరాటాల స్ఫూర్తిగా ఉద్యమించాం. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడ్డాం మంత్రిగా ఉన్న ఇదే సిద్ధాంతంతో ముందుకు వెళుతున్న నని, 30 సంవత్సరాలు పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణను, 100 సంవత్సరాల్లో జరగని బీసీ కులగనను విజయవంతం చేసాము అదేవిధంగా ఎస్టీల సమస్యలను పరిష్కరిస్తాం. అందరూ బాగుండాలి అన్న కుంజా రాము ఆశయాల సాధన కోసం పనిచేస్తాం కుంజ రాము వర్ధంతి సభ కోసం వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిచిన మంత్రి సీతక్క ఆస్తులు అంతస్తులు పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల కోసమే పని చేస్తాం ప్రజల కోసం పని చేసిన బంధుత్వం ఎప్పటికీ పోదు..

అందుకే రాము మరణించి 20 సంవత్సరాలు అవుతున్న ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు మీరంతా ఇక్కడికి వచ్చారు. నేను కూడా ఉద్యమంలో ఎప్పుడో చనిపోయేదాన్ని తృటిలో ఎన్నో ఎన్కౌంటర్ ల నుండి బయటపడ్డాను ఇది నాకు బోనస్ లైఫ్ ఇదంతా నాకు పునర్జన్మే, మిగిలిన జీవితాన్ని ప్రజల కోసం సేవ చేయాలనీ ప్రజా జీవితంలో ఉన్నాను అని అన్నారు. ఈ జీవితమంతా ప్రజలకి అంకితం మీ సహాయ సహకారాలు నన్ను బలవంతురాలని చేస్తుంది. మీరు అందించే బలంతో పేదరిక నిర్మూలన, ఆదివాసీలు అట్టడుగు వర్గాల హక్కుల రక్షణ కోసం కడదాకా నిలబడతా తన భర్త కుంజ రాము జ్ఞాపకాలను గుర్తు చేసుకునే క్రమంలో భావోద్వేగానికి లోనైనా మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, కళాకారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# దొంతికి మంత్రి పదవి దక్కేనా...?

మొదటిపేజీ తరువాయి

ఈ పదవికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డే సమర్థుడని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణలో దొంతి మాధవరెడ్డికి అవకాశం రావాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీలో మాధవరెడ్డికి నిబద్ధత గల నాయకుడనే పేరు ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకుడిగా ఆయనకే గుర్తింపు ఉంది. రాష్ట్రస్థాయి నాయకులైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్కతో పాటు మాజీ మంత్రి జానారెడ్డిలకు సమకాలికునిగా చెప్పవచ్చు. 40ఏళ్ల సుధీర్ఘ రాజకీయ చరిత్రలో మాధవరెడ్డి అంటే నిబద్ధత కమిట్‌మెంట్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచాడు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం మొదటి నుంచి కష్టపడ్డ నాయకుడిగా మాధవరెడ్డికి రాష్ట్రంలోనే ఒక గుర్తింపు ఉంది. నియోజవకర్గంలోని చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థావాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్‌గా బీసీసీబీ చైర్మన్‌గా ఎమ్మెల్యేగా పదవులు చేపట్టాడు. రాజకీయంగా జిల్లా పార్టీ అధ్యక్షునిగా రాష్ట్ర పీసీసీ సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసమే తన జీవితాన్ని ధారా పోస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు ఎంతో కష్టపడి పనిచేస్తున్న నాయకునిగా గుర్తింపు పొందాడు. ఇలాంటి నాయకునికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అడుగడుగున అన్యాయమే చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కలహాల కుంపటి అని పేరు ఉన్నప్పటికీ మాధవరెడ్డి మాత్రం ఆ కలహాల కుంపటిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిబద్ధత కలిగిన రాజకీయ నాయకునిగా రాష్ట్రంలోనే గుర్తింపు పొందాడు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన హయం నుంచి పార్టీలో ఏ పని చెప్పిన సమర్ధవంతంగా నిర్వహిస్తూ వస్తున్నాడు. 2004 వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో ఎంతో ప్రముఖ పాత్ర పోషించి ఆ సంవత్సరం ఎన్నికల్లో శాసనసభ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మణ్‌రెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించాడు. 2009లో ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయినప్పటికీ ఎలాంటి కలతచెందకుండా పార్టీ అభివృద్ధి కోసమే పని చేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాధవరెడ్డికి టికెట్ ఇవ్వకుండా మోసం చేసింది. అయినప్పటికీ నియోజకవర్గ ప్రజల ఆధారాభిమానాలను చొరగొన్న నేతగా ప్రజల అభిప్రాయం కాంగ్రెస్ కార్యకర్తలా బలమైన కోరిక మేరకు ఇండిపెండింట్ అభ్యర్థిగా బరిలో నిలిచి అనూహ్యంగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాడి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం కొనసాగిస్తున్న ఆ రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందింది ఒక్క రెడ్య నాయక్ మాత్రమే. ఇండిపెండింట్‌గా గెలుపొందిన మాధవరెడ్డికి అప్పుడు ఏర్పాడిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాధవరెడ్డిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తానని ఆశ పెట్టినప్పటికీ మాధవరెడ్డి మాత్రం ఎలాంటి ఆఫర్లకు ఆశపడకుండా తను నమ్మిన పార్టీని వీడకుండా తిరిగి ఢిల్లీకి పోయి రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తన రాజకీయ నిబద్ధతను నిరూపించుకున్నాడు. ఎంతోమంది నాయకులు పదవుల కోసం కక్కృత్తి పడి పార్టీలను మోసం చేసి పిరయింపులకు పాల్పడి జంప్‌జిలానిలుగా నీతిమాలిన రాజకీయాలు చేసినప్పటికీ మాధవరెడ్డి మాత్రం నిఖర్సయిన కాంగ్రెస్ వాధిగానే నిలబడ్డాడు. 2014 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికిరెప్పొలా చూసుకున్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ 2023వరకు ప్రజల్లో ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కోసం ఎంతో కృషి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు పొందిన నాయకునిగా ఉన్నారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన మాధవరెడ్డికి మంత్రి పదవి వస్తుందని నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ కాంగ్రెస్ అధిష్టానం పార్టీ పిరయింపులు చేసినవారికి, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇవ్వడం సీనియర్ నాయకునిగా తనను గుర్తించకపోవడంతో మాధవరెడ్డి నిరాశ ఉన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మంత్రి పదవులను పెండింగ్‌లో పెట్టడం వలన రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, బీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు ఢిల్లి పెద్దల సమక్షంలో మంత్రి పదవులు ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇందులో మాధవరెడ్డికి అవకాశం దక్కాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఢీల్లిలో ఉన్న మాధవరెడ్డి తనకు మంత్రి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసి తన కోరికను చెప్పుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మాధవరెడ్డి సమర్ధతను గుర్తించి రాష్ట్ర నాయకత్వం రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పదవి గానీ ప్రభుత్వంలో కీలకమైన పదవిగాని ఇచ్చిందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ అందుకు మాధవరెడ్డి సుముఖత వ్యక్తం చేయకుండా మంత్రి పదవి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. రాజకీయ పరంగా సీనియార్టీని గానుక గుర్తిస్తే మంత్రి పదవి మాధవరెడ్డికే రావాలని పలువురు విశ్లేషకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు రాష్ట్ర చరిత్రలో నర్సంపేటకు మంత్రి పదవి రానందున ఎలాగైనా మాధవరెడ్డిని మంత్రి పదవి వరిస్తుందని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

పర్వతగిరి, మార్చి 27, ప్రభాతవార్త

ఏప్రిల్ 27న జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం సన్నాహన సమావేశానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని పిఎసిఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు అవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభకు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వ చంద్రశేఖర్‌రావు హాజరవుతారని రాభోయే కాలమంతా బిఆర్ఎస్ పార్టీదేనని నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల తరుపున ఉండాలని కోరారు. ఈ భారీ బహిరంగ సభను విజయతవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లునావత్ పంతులు, మాజీ జిల్లా రైతుబంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతు బంధు మండలాధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బండి సంతోష్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చిన్న మాధవరావు, ధర్నోజు దేవేందర్; మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జీడి గట్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య రవి, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, భూక్య వీరన్న, దేవీలాల్, నాయకులు, చిరుత విజయ్, భద్రునాయక్, దొమ్మటి రాజు, కందికట్ల ప్రవీణ్, రవీందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై దాడులు

**-8మందిపై కేసు నమోదు,**

**600లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**


**-31లీటర్ల సారాయి, 60కిలోల బెల్లం,20కిలోల పటిక సీజ్**

**-ఎక్సైజ్ సిఐ జి.చిరంజీవి**



*మహబూబాబాద్ బ్యూరో,మార్చి27,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని కురవి మండలం బలపాల, లింగ్యతండా, జగ్యతండా, మహబూబాబాద్ మండలంలోని భజనతండాలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా ఎక్సైజ్ సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8మంది బానోత్ చిలకమ్మ, అచ్చమ్మ, భద్ర, కవిత, హరికిషన్, రాందాస్, వెంకన్న, భూక్య వెంకన్న లపై కేసు నమోదు చేసి 31లీటర్ల సారాయి, 60కిలోల బెల్లం, 20కిలోల పటికను సీజ్ చేసినట్లు తెలిపారు. 600లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారాయి రవాణాకు ఉపయోగిస్తున్న 3ద్విచక్ర వాహనాలను సీజ్‌చేశామన్నారు. నిందితులను సంబందిత తహశీల్దారుల ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు చంద్రశేఖర్, మౌనిక, అశోక్, కిరిటి, హెడ్‌కానిస్టేబుళ్లు మధు, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యాదగిరి, రాజు, శేఖర్, వెంకన్న, నర్సింగరావు, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## శివాలయ పునర్నిర్మాణానికి రూ లక్ష విరాళం

*చిట్యాల, మార్చి 27 ప్రభాతవార్త:*



మండలంలోని నవాబుపేట గ్రామంలో ఉన్న శివాలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు ఉపక్రమించారు. ఈ మేర కు గ్రామానికి చెందిన కాల్వ సుగుణమ్మ కుమారు రమేష్ రెడ్డి, సురేష్ రెడ్డి లు ఆలయపున నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా రూ లక్ష విరాళాన్ని చెక్కు ద్వారా అందించి తమ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కును అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మోతుకూరి నరేష్, ప్రధాన కార్యదర్శి సర్వ శరత్, కోశాధికారి మందల రాఘవరెడ్డి, కమిటీ సభ్యులు కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పనవేని రవి, బొమ్మ శంకర్, అనగాని రాజయ్య, మోతుకూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, కసిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, చెక్క నరసయ్య , ఆలయ ప్రధాన అర్చకులు రఘునందన్ శర్మ, కాల్వ సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలో ఇద్దరు సూపర్వైజర్లపై కేసు నమోదు

*కాళేశ్వరం మార్చి 27 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక్కొక్క ఇసుక లారీ డ్రైవర్ వద్ద నుండి అదనంగా రూ.500 చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడిన పూసుకుపల్లి1 ఇసుక క్వారీ సూపర్వైజర్ లైన గజ్జి బక్కయ్య, సొల్లేటి నవీన్ అను ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కాలేశ్వరం ఎస్సై జి. తమాషా రెడ్డి గురువారం తెలిపారు. ఇసుక క్వారీలో లోడింగ్ కు వచ్చిన ఇసుక లారీ డ్రైవర్ల వద్ద నుండి ఒక్కోలారికి రూ. 500 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేయడమైందని ఎస్ఐ తమాషా రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తమాషా రెడ్డి మాట్లాడుతూ.. ఇసుక క్వారీలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఇసుక క్వారీలల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.

## దంతాలపల్లి పాఠశాలలో పోషన్‌మేళ

*దంతాలపల్లి,మార్చి27,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి, దాట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఐటిసి స్మార్ట్ ఆశీర్వాద్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం పోషన్‌మేళ నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్‌రెడ్డి, విజయ్‌కుమార్, మధుసూదన్‌రావు, పాషాలు సమతుల్య ఆహారం యొక్క ప్రాధాన్యత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి టీచర్‌లు పాఠశాల విద్యార్థులను ఆహార పదార్థాలపై ప్రశ్నలు అడిగి సరైన సమాదానం చెప్పిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీదేవి, అంగన్వాడి సూపర్‌వైజర్ సుధా, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయ బృందం, మహిళా గ్రూప్ సభ్యులు, జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, టీం మెంబర్‌లు జలగం కవిత, క్రాంతికుమార్, సరస్వతి, సునిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా రైతుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

*బయ్యారం,మార్చి27,ప్రభాతవార్త:*

మండలంలోని మహిళా రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రిక పరికరాల కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ 2024-25 పథకం ద్వారా వివిధ వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ధరఖాస్తు చేసే మహిళా రైతులకు భూమి పట్టా పాస్‌పుస్తకం ఉండాలని, ట్రాక్టర్ పనిముట్ల కొరకు అయితే ట్రాక్టర్ ఆర్.సి ఉండాలని, ఆధార్ జీరాక్స్‌తో పాటు ధరఖాస్తు ఫారం నింపి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈ నెల 28లోగా అందజేయాలని తెలిపారు. మహిళా రైతుల్లో సన్నా, చిన్నకారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఎఈవోలను సంప్రదించాలన్నారు.

## వరద బాధితులకు చేయూతనివ్వడం హర్షణీయం

*మరిపెడ,మార్చి27,ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలంలోని సీతారాంతండా, బాలినె ధర్మారం, ఉల్లెపల్లి గ్రామాల్లో వరదలు వచ్చి ప్రజలు తీవ్రంగా నష్టపోవడంతో గురువారం వెల్స్ పార్గో యునైటెడ్ వే ఆఫ్ హైద్రాబాద్ వారి సహకారంతో జీవనోపాది కింద మేకలను తహశీల్దారు దొడ్డారపు సైదులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడం గొప్ప విషయమని, వీరిని ఆదుకునేందుకు మిగతా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడే జీవితంలో వారిని మరిచిపోరన్నారు. వారి వెంట సంస్థ ఆర్గనైజర్ మెరుగు భరత్, రాములు, ప్రశాంత్, రమేష్, సూర్యప్రకాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికలతో ఎంతో మేలు

*కురవి,మార్చి27,ప్రభాతవార్త:*



దేశంలో ఒకేసారి ఎన్నికలు జరుగడంతో ఖర్చులు తగ్గి దేశ అభివృద్ధికి ఎంతగానో తొడ్పడుతుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ శర్మ అన్నారు. గురువారం రామోజు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1984నుండి బిజెపి పార్టీ మెనిఫెస్టోలో దేశంలో ఒకేసారి ఎన్నికలు జరుగాలని ప్రొత్సహించిందన్నారు. ప్రధాని మోడీ దీనిపై కమిటీ వేసి కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌ను నియమించారన్నారు. దేశంలో పదే పదే ఎన్నికలు జరిగినప్పుడల్లా కోడ్ ద్వారా అభివృద్ధికి ఆటంకంగా ఉంటుందన్నారు. అలాగే వంద రోజుల్లో గ్రామపంచాయతీ ఎలక్షన్స్, ఎంపి ఎలక్షన్స్, ఎమ్మెల్యే ఎలక్షన్స్ అన్ని పూర్తి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొణతం పెంటయ్య, బూత్ అధ్యక్షులు వెంకటేష్, జిన్నె నరేందర్, పొన్నెబోయిన ప్రభాకర్, కోడి రామకృష్ణ, బాదావత్ మోతిలాల్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

*చిట్యాల, మార్చి 27 ప్రభాతవార్త ;*



మండలంలో ని గుంటూరు పల్లి, తిరుమలాపురం గ్రామంలో గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, హాజరు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులకు గురైన పశువులకు చికిత్స అందించారు కార్యక్రమంలో , వైస్ చైర్మన్ ఎండి రఫీ, డైరెక్టర్ లు మెరుగు లక్ష్మి, భూక్య రాజు నాయక్, మార్కెట్ కమిటీ సెక్రెటరీ కనక శేఖర్, ఏడి, డి ఆర్ వెంకన్న, పశు వైద్యాధికారి డాక్టర్ అజయ్, సిబ్బంది, గోపాలమిత్ర లక్ష్మ్మి, సుజాత, కరుణాకర్, సోనీ, మార్కెట్ సిబ్బంది బొచ్చు రాజు, పడిదల దేవేందర్ రావు, రైతులు అల్లం సమ్మయ్య, శివరామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
SITUATION VACANT
★ చర్చి కార్ డ్రైవర్ కావలెను. జీతం + రోజు పెట్రోల్ + టిఫిన్ + లంచ్. కాల్ 9963478557
(Ro.No.48216)
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## పుష్కరాల అభివృద్ధి పనుల పరిశీలన

కాళేశ్వరం, మార్చి 27, ప్రభాతవార్త



సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనుల్లో భాగంగా దేవాదాయ శాఖ ద్వారా చేయబడుచున్న ప్రసాదం కౌంటర్ భవనము, కళ్యాణ మండపం షెడ్డు నిర్మాణము, పార్కింగ్ స్థలము లో సీసీ ఫ్లోరింగ్, మరియు శ్రీ సూర్య ఆలయం ముందు సిసి ఫ్లోరింగ్, విఐపి ఘాటు వద్ద మండప నిర్మాణాలు లైటింగ్ ఏర్పాట్లు, సరస్వతి విగ్రహం నిర్మాణ పనులు వివిధ పనులను కాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ మరియు దేవాదాయ శాఖ ఎస్సీ దుర్గ ప్రసాద్ మరియు స్థపతి శ్రీవల్లి నాయగం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ చందర్, అశోక్, సిబ్బంది, కాంట్రాక్టర్లు ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ధ్యేయం

**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో**

**జంగా రాఘవరెడ్డి, దుద్దిల్ల శీను బాబు**

మల్హార్ రావు, మార్చి 27, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రధాన కూడలిలో శుక్రవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడిదల రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అభియాన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలు అర్పించి సాధించిన స్వతంత్రాన్ని, అంబేద్కర్ పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం రచించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలని అన్నారు. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివని, కేంద్రంలోని అమిత్ షా మరియు బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. అదేవిధంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు. రాజ్యాంగ రక్షణే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొండా రాజమ్మ, క్రాంతి కుమార్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇందారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవార్ల దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**బిజెపి పెద్దపల్లి పార్లమెంట్**

**ఇంచార్జి గోమాసే శ్రీనివాస్**

**అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న**

**నాయకులు, గ్రామస్తులు**

కాటారం, మార్చి 27, ప్రభాతవార్త



కాటారం మండలం జాదరావుపేట శివారులోని రఘుపల్లి లో బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి గోమాసే శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మైల్లమ్మ చెలకలో నిర్వహిస్తున్న సమ్మక్క, సారక్క జాతర రెండవ రోజు మేడారం పూజారులు సిద్దబోయిన లక్ష్మన్ రావు, చందా హన్మంతరావు, సిద్దబోయిన ముత్యపు రావులు వనం నుండి సమ్మక్క తల్లిని గద్దెల పై ప్రతిష్ట చేసి, నాయకపోడు పూజారి జంబూల లక్ష్మయ్య ఆధ్వర్యంలో శివసత్తుల, పోతురాజుల విన్యాసాలతో అమ్మవారికి గ్రామస్తులు మొక్కులు చెల్లించారు. గురువారం పూజ కార్యక్రమం లో గోమాసే శ్రీనివాస్ తో పాటు బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డితో పాటు ఐదు మండలాల నుండి వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పిఎస్, తుడుం దెబ్బకు సంబందించిన నాయకులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ ప్రాంత ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవార్ల ఆశీర్వాదాలు చల్లని దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు,మహిళలు, యువకులు వివిధ కుల సంఘాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విశ్వదీప్తి లో ముందస్తు రంజాన్ వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన కరస్పాండెంట్ ఏం కే సుదర్శన్**

మల్హార్ రావు, మార్చి 27, ప్రభాతవార్త




మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం గ్రామర్ హైస్కూల్లో ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెడ్ ఎంకే సుదర్శన్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ఇస్లాం మత క్యాలెండర్ ప్రకారం 9 వానెల రంజాన్ గురించి కఠిన ఉపవాసం గురించి విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశంలో అన్ని మతాలను గౌరవిస్తూ భిన్నత్వంలో ఏకత్వంగా వర్ధిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సేమ్యాతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మెర్సీ వర్గీస్, ఉపాధ్యాయురాలు సజ్మా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తైబజార్ షాపింగ్ కాంప్లెక్స్ వేలం నిర్వహణ

మహదేవపూర్, మార్చి 27, ప్రభాతవార్త



మహదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తైబజారు(అంగడి), షాపింగ్ కాంప్లెక్స్ 2025 2026 సంవత్సరమునకు గురువారం వేలము నిర్వహించారు. డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ ఎం. వీరభద్రయ్య అప్ సెట్ ధర: 266310/ రూపాయలు ఉండగా ఇందులో తుపాకుల రామయ్య, నాగుల ధర్మయ్య మరియు గడ్డం నగేష్ లు వేలంలో పాల్గొనగ గడ్డం నగేష్ రూ.3,01000/ (అక్షరాల మూడు లక్షల ఒక వేయి రూపాయల కు) కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మండల పంచాయతీ ఆఫీసర్ ఏ. ప్రసాద్ , పంచాయతీ కార్య దర్శి సి.హెచ్. కల్పన, గ్రామప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

మహాముత్తారం, మార్చి 27, ప్రభాతవార్త

మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశం శనివారం రోజున ఉదయం 11:30 లకు సొసైటీ ఛైర్మెన్ సోమ శాంత కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సీఈవో మార్క శ్రీధర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంఘ సభ్యులు, రైతులు అందరూ సకాలంలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు.

## మండలంలో సెలూన్ దుకాణాల సంపూర్ణ బంద్

మహాముత్తారం, మార్చి 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లిలో కార్పరేట్ సెలూన్ లకూ నిరసనగా గురువారం మహాముత్తారం మండలకేంద్రంలో సెలూన్ షాపులు సంపూర్ణగా బంద్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణ కుటుంబాలు పేద కుటుంబాలని, కులవృత్తి చేసుకుంటూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నామన్నారు. నాయి బ్రాహ్మణ కులము గొప్ప సేవకులం అని, మానవ జీవితంలో మానవుడు పుట్టిన దగ్గర నుండి మరణించే వరకు నిత్యం కార్యక్రమాలు కుటుంబ సభ్యులు లాగా చేస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లా మొత్తం గ్రామస్థాయి నుండి మండల స్థాయిలో బందు పిలుపునిచ్చిన నేపథ్యంలో మహాముత్తారం మండలంలో సంపూర్ణంగా బంద్ విజయవంతమైందన్నారు. మహాముత్తారం మండలం కు చెందిన నాయి బ్రాహ్మణ కుల సంఘ నాయకులు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం త్యాగం సహనానికి ప్రతీక

**విలాసాగర్ లో పూసల శశికాంత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

కాటారం, మార్చి 27, ప్రభాతవార్త

రంజాన్ మాసం త్యాగానికి సహనానికి ప్రతీ కానీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూసల శశికాంత్ అన్నారు. గురువారం కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని పూసల శశికాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఇఫ్తార్ విందును కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ..సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌబ్రతృత్వాన్ని పెంపొందించే మాసమే రంజాన్ మాసం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టెం సత్తయ్య, పప్పుల రాజయ్య, చిగురు రాజు, మురుకుట్ల స్వామి, వీరబోయిన రాజసాగర్, పెండ్యాల మల్లయ్య, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి మండల కేంద్రంకి వైద్య అధికారి నియామకం

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 27*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గారి ఆదేశాలను ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి ( )కు నూతనంగా డాక్టర్ అబ్దుల్ జునేడి ఖాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటేషన్ పై పూర్తి స్థాయి డి డి ఓ పవర్తో చేయడం జరిగినది. నేడు వైద్యాధికారి పదవి బాధ్యతలను తీసుకున్న అనంతరం పల్లె దవకాన డాక్టర్లు (లీలిబీశి)తో సమావేశం ఏర్పాటు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగు ఆరోగ్య సేవల గురించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల గురించి తెలుసుకోవడం జరిగినది. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును సమయపాలనతో పాటించాలని కోరినారు. ఎవరైనా నిరక్ష ్యంల్లె చేస్తే పై అధికారులకు తెలియజేస్తామని తెలిపినారు. అందరూ సమన్వయంతో పని చేస్తే తగిన ఫలితాలు వస్తాయని ప్రజలకు సేవ లందిస్తామని తెలియజేశారు. ఎండాకాలంలో వచ్చు నీళ్ల విరేచనాలు,



బంక విరోచనాలు, చర్మవ్యాధులు ,హార్ట్ ఎటాక్ మొదలగు వ్యాధులకు ప్రజలు గురి అయ్యాయి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరినారు .ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్య సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకొని రోగాలకు గురి కాకుండా ఉండాలని కోరినారు. ఈ కార్య క్రమంలో పల్లెదావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిహెచ్ఓ జ్ఞాన సుందరి,ఆరోగ్య పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి పంపిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

**తెలంగాణ బంజారా సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి. సజ్జన్ నాయక్**

**మార్చి 27, ప్రభాతవార్త బాలసముద్రం :** గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో లంబాడి భాష అయినా గోరుబోలిని రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలనే అంశాన్ని లేవనెత్తి చర్చించి ఆమోదింప చేయడమే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి పంపడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. సజ్జన్ నాయక్ అన్నారు. గతంలో ఇదే అంశం గురించి మా యొక్క రాష్ట్ర సంఘం తరఫున రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర పర్యాటకం సాంస్కృతిక, పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కి, ఇతర మంత్రిమండలికి, గిరిజన శాసనసభ్యులకు ఇతర శాసనసభ్యులకు విజ్ఞప్తుల ద్వారా విన్నవించడం జరిగింది అని అన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో నివ సిస్తున్న బంజారా, లంబాడీలు వేషధారణ, సంస్కృతి సాంప్రదాయాల్లో ఒకే విధానాన్ని ఆచరిస్తూ గోర్ బోలి భాషను తమ మాతృభాషగా ఆచరిస్తూ జీవిస్తున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 12 కోట్ల మంది, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 లక్షల మంది మాట్లాడే భాష గోర్ బోలి కాబట్టి ఈ భాషను సులభంగా అర్థం చేసుకొని లిపి ని కొనసాగించుటకు రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని విజ్ఞప్తులు కోరడం జరిగింది. ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం కొరకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్టీ శాసనసభ్యులు విశేష కృషి చేసినందుకు ఈ రోజున జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వచ్చి ఆమోదం పొందడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా మా మాతృభాష అయిన గోల్డ్ బోలి ని రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలనే అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, చర్చించి ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి మండలి కి, గిరిజన శాసనసభ్యులకు, మరియు శాసన సభ్యులందరికీ మా యొక్క తెలంగాణ బంజారా సంక్షేమ సంఘం తరపున ప్రొఫెసర్ జి వీరన్న నాయక్, జి. సజ్జన్ నాయక్, ఎల్. దాస్య నాయక్, భూక్య మోతిలాల్ నాయక్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలంగాణ బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. సజ్జన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మండలంలో పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి.

*రాయపర్తి ప్రభాతవార్త మార్చి 27*

రాయపర్తి మండలంలోని భాదిత కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు నేడు రాయపర్తి మండలం పాణ్య నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆంగోతు యాకుబ్ తండ్రి గారైన ఆంగోతు దేవోజి గారు గత కొద్దిరోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి కుటుంబ సభ్యులు పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఆర్థిక సహాయం అందించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు అనంతరం రాయపర్తి మండలం, జయరాం తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ నాన్నమ్మ గారైన బీకీ గారు,ఆనారోగ్యంతో మర ణించగా, ఈరోజు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాహాయం అందించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ కుమార్ తండ్రిగారైన మచ్చ కొమురయ్య గారు, గత కొద్దిరోజుల అనారోగ్యంతో మరణించగా, ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారునేడు రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసరబోయిన కొమురయ్య గారు గత కొద్దిరోజుల క్రితం



ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి కుటుంబ సభ్యులు పరామర్శించి,ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు అనంతరం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన.. కసరబోయిన(తుమ్మల) సాయమ్మ గారు,ఆనారోగ్యంతో మరణించగా,ఈరోజు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారుఅనంతరం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన గుడమాల వెంకన్న ప్రమాదవశాత్తు గాయపడి,చికిత్స అనంతరం ఇంటి వద్ద తీసుకుంటుండగా,వారిని పరామర్శించి కుంటుంభ సభ్యులను ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నా,ఆర్థిక సహాయం అందించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఝాన్సీ రెడ్డి గారి వెం !!బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీఓ...ఒక్కసారన్న వచ్చిపోవా!!!

**నీ లైసెన్స్ దారులు ఎలా నడుపుతున్నారోచూడు!!!**

**మూల మలుపుల వద్ద వాహనాలు నిలుపొచ్చా?**



**(పరకాల ప్రభాతవార్త)** అడ్డగోలుగా ఆటోల అడ్డాలు. మూల మలుపులు చెంతనే పార్కింగ్ లు దరిమిలా రోడ్డు ప్రమాదాలు. ఇష్టారాజ్యంగా ఆటోలు నడిపే వారు వ్యవహరిస్తున్నారని పరకాల ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద అంబాల రూటులో, అలాగే హన్మకొండ రహదారిలో సెంటర్ మూల మలుపుల వద్దనే ఆటోలు నిలుపుతారు. అలాగే సెంటర్ నుంచి హుజురాబాద్ రూటులో బస్సులు లోపలికి వెళ్లే దారి చెంతనే ఆటోల అడ్డా హన్మకొండ రూటులో బస్సులు బయటికి వచ్చే దారి మూలమలుపు వద్ద ఆటోలకు అడ్డాలుగా మార్చుకున్నారు. బస్ స్టేషన్ రెండు దారులలో ఆటోలే. అసలు మూల వద్ద ఆటోలు గానీ, ఇతర వాహనాలు నిలుపకుండా ఉంటుంది. అయినా నిబంధనలు ఇక్కడ భేఖాతర్. ఇష్టారాజ్యంగా అడ్డగోలు కొనసాగిస్తున్నా ఆటోల నిర్వాకం పట్ల వాహనాల తనిఖీ నిర్వహించి చర్యలు తీసుకోవాలని పాదచారులు కోరుతున్నారు. బస్ స్టేషన్ సెంటర్ నాలుగు ప్రధాన రహదారుల్లో రోజుకు కనీసం రెండు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. అంతేగాకుండా మైనర్ లు అలువేగంతో వాహనాలు నడుపుతూ భయాందోళనకు గురి చేస్తున్నారు. వారికి అసలు లైసెన్స్ పొందే వయస్సు కూడా ఉండదు. నిరక్ష ్యంల్లగా వ్యవహరిస్తున్న ఆటోలు, అడ్డగోలు డ్రైవింగ్ చేసే మైనర్ల పట్ల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు చెబుతున్నారు. కాగా ఆర్టీఓ గారు... జర ఒక్కసారి పరకాలకు వచ్చిపోరా! అంటూ ప్రజలు కోరుతున్నారు.

## ఎస్సైని సన్మానించిన 51 వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ

**మార్చి 27, ప్రభాతవార్త బాలసముద్రం :** సుబేదారి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పనిచేసి ప్రమోషన్ పొంది తిరిగి అదే స్టేషన్ కు ఎస్సైగా నియమితులైన ప్రకాశ్ రెడ్డి ని 51వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ నాగరాజు, మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీ కాంగ్రెస్ కమిటీ సభ్యులు , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వేల్పుల అనిల్, బత్తిని లింగమూర్తి, నల్లేల స్వామి, మహమ్మద్ సలీం, రాములు తదితరులు ఎస్సైని బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నీతికి నిజాయితీకి మారుపేరైన ఎస్సై ప్రకాష్ రెడ్డి ని సన్మానించడం తమను తాము సన్మానించుకున్నట్లుగా 51 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ నాగరాజ్ అన్నారు. వారు ఎస్ఐ గా ప్రజా సేవ చేసి మరింత మంచి పేరు తెచ్చుకోవాలని కొండ నాగరాజు అన్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ముగిసిన భౌతికశాస్త్ర జాతీయ సదస్సు

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) మార్చి 27:*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో 27032025 న కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన "ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సి ఐ ఎం ఎస్ ఎస్ ఈ ఈ 2025)" అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ భౌతికశాస్త్రం ఆచార్యులు, అకుట్ అధ్యక్షులు ప్రొఫెసర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ శక్తి వనరులను అదాచేసే బ్యాటరీలు ,మైక్రో చిప్స్, పవర్ సేవింగ్ ఏ సీ లు ,బుల్లెట్ ట్రైన్స్ లాంటి ఆవిష్కరణలకు మెటీరియల్ సైన్స్ దోహద పడిందని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా కెడిసి ప్రిన్సిపాల్ డా. జి.రాజారెడ్డి మాట్లాడుతూ శక్తి వనరుల సంరక్షణ మరియు మానవ జాతి పురోభివృద్ధికి అవినాభావ సంబంధముందని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సహజమైన ప్రకృతి ద్వారా ఉత్తేజితం చెంది విన్నూత్న పరిష్కార మార్గాల ద్వారా నూతన పరికరాలను సృష్టించి భావితరాల అవసరాలను తీర్చే మెటీరియల్ సైన్స్ అభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. సదస్సు కన్వీనర్ !! అర్గనైజింగ్ సెక్రటరీ డా. పి.అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ సదస్సు కొరకు 120 పరిశోధన పత్రాలు రావడం గర్వించదగినదని తెలియజేస్తూ సదస్సు రిపోర్ట్ అందించారు.సదస్సు నిర్వహణకు దిశా నిర్దేశం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ కు,సదస్సు నిర్వహణలో సహకరించిన బోధన బోధనేతర సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు . విశ్రాంత బౌతిక శాస్త్ర ఉపన్యాసకులు డా.శంకర్ నారాయణ సదస్సులో ప్రసంగిస్తూ ప్రకృతి ద్వారా స్ఫూర్తి పొంది వివిధ సాధనాలను సృష్టించి శక్తి వనరులను సంరక్షించు కోవాలని అన్నారు . తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం,శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సేషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. వారందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసారు. పోస్టర్ ప్రజెంటేషన్ లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ శ్రీమతి ఈ. కవిత,ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ, అధ్యాపకులు,భోధన, బోధనేతర సిబ్బంది, ఇతర కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.సహ సమన్వయ కర్త కవిత వందన సమర్పణ చేశారు.



# వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, మార్చి 27, ప్రభాతవార్త :** కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రము!! అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందు తున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటకప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రట రీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలోఎంపీడీఓ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## డి.సి.ఆర్.బి. నలివేల లక్ష్మణ్ ముదిరాజ్ కి ఘన సన్మానం



ములుగు, మార్చి 27, ప్రభాతవార్త :

ఇటీవల కాలంలో రామగుండం కమిషనరేట్ ఏ.ఎస్సైఖిగా విధులు నిర్వహించి, ప్రమోషన్లో బదిలీఖిపై ములుగు జిల్లాఖి కు నూతనంగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరోనలివేల లక్ష్మణ్ఖి ముదిరాజ్ఖికి ఈరోజు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయానికి ఆహ్వానించి, ముదిరాజ్ఖిల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని ఇచ్చి, శాలువాఖితో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లా డుతూ... ఇతర ప్రాంతాల నుంచి బదిలీ పై ములుగు జిల్లా కు విచ్చేసిన ఉద్యోగులందరని మెపా ఘనంగా సన్మానించుకోవడం జరుగు తుందని, జాతి బిడ్డలు ఎక్కడ ఉన్నా ఒకరికొకరు మర్యాదపూర్వకంగా కలుసు కోవడం, మాట్లాడుకోవడం జాతి ఐక్యతఖికు నిదర్శనం అని తెలిపారు. అనంతరం డి.సి.ఆర్.బి. నలివేల లక్ష్మణ్ఖిముదిరాజ్ మాట్లా డుతూ... సన్మానం చేసినా మెపా టీమ్ కి, ముదిరాజ్ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, మెపా జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి రాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, కానిస్టేబుల్ నూనె అశోక్ ముదిరాజ్, బొజ్జ సిద్దార్థ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.




## ములుగు డిగ్రీ కళాశాల అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

ములుగు, మార్చి 27, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేరడానికి కళాశాల రూపొందించిన 202526 సంవత్సరానికి అడ్మిషన్ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ టీఎస్ దివాకర ఆవిష్కరించారు. కళాశాలలో అడ్మిషన్లు పెంచడానికి మరియు కళాశాల అందిస్తున్న సౌకర్యాలను, గత సంవత్సరము కళాశాల విద్యార్థులువివిధ ఉన్నత విద్య పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలతో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది..ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, న్యాకు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కవిత, కళాశాల అడ్మిషన్ కై దోస్త్ కన్వీనర్ డాక్టర్ జె శంకర్ మరియు దోస్త్ కమిటీ సభ్యురాలు అధ్యాపకురాలు బి శిరీష పాల్గొన్నారు. కళాశాల అడ్మిషన్లు పెంచడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

ములుగు జిల్లా ప్రభాత వార్త,

గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసు కోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసు కోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు



ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.ఈ వీడియో సమావేశం లో ఆర్ డబ్లు ఎస్ ఎస్.సి. మల్లేశం, డి ఎం సివిల్ సప్లయి రాం పతి, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డి ఈ ఓ పాణిని, డి డి పోచం, డి డబ్ల్యూ ఓ శిరీష, ఆర్ ఎం ఓ లు డా. నరేష్, డా. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారుల మాయాజాలం

## జిఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

### సమాచార హక్కు చట్టం ఉల్లంఘన...

### 1970 నుండి మరికాల జెడ్ లో ఉన్న సర్వే నెంబర్లు మాయం..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త:** సమాచార హక్కు2005 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పూనెం సాయి డిమాండ్ చేశారు.గురువారం నాడు పాత్రికేయుల ముఖాముఖి సమావేశంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రసంగిస్తూ. వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామమైన మరికల (జెడ్) గల కొన్ని సర్వే నెంబర్ లపై ఫిబ్రవరి 27న సమాచారం హక్కు 2005 చట్ట ప్రకారంగా 1970 నుండి నేటి వరకు సమాచారం హక్కు ద్వారా అడుగుతే 2011 నుండి రికార్డు ఉన్నాయని చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.రెవిన్యూ కార్యాలయంలో 1970 రికార్డు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదే సర్వే నెంబర్లు గతంలో ప్రభుత్వ భూమి అయినప్పటికీ ప్రస్తుత కాలంలో అది ఒక గిరిజనేతరుడి కబంధ హస్తాలలో ఉందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో 1970 నుండి రెవిన్యూ రికార్డు ఏమైందని ఆయన మండిపడ్డారు. దీనిపై గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెకండ్ అప్లికు వెళ్తామని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన సంబంధిత రెవెన్యూ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టాన్ని కూని చేస్తూ గిరిజననేతర్లకు అక్రమ పట్టాలు చేస్తూ అధికారులకు డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మరికాల జెడ్ అక్రమ పట్టాలపై త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మీడియా ముఖంగా తెలిపారు.

# ఏటూరునాగారం వార్త

## మన్ కి బాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### వినుకోలు చక్రవర్తి



**ప్రభాత వార్త ఏటూర్ నాగారం.**ఈనెల 30032025 న జరిగే మన్ కీ బాత్ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఏటూర్ నాగారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకోల్లు చక్రవర్తిపిలుపునిచ్చారు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈనెల 30న ఉదయం 11 గంటలకు మన్ కి బాత్ ప్రోగ్రాం ద్వారా దూరదర్శన్ ఛానల్ లో మన ముందుకు వస్తున్నారు ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బూత్ అధ్యక్షుడు మీ యొక్క బూతులలో మీ బూత్ కమిటీ సభ్యులు మరియు మీ బూతులో ఉన్న మండల పదాధికారులు జిల్లా పదాధికారులు లను కలుపుకొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనిఅలాగే శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూతు లు ఆ యొక్క అధ్యక్షులు సంప్రదించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

# పోషాలు మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించే మహా నాయకుడు పోశాలు.సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర నగరం సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు అంబాల పోశాలు మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం అంబాల పోషాలు సంతాప సభ పొదిళ్ల చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఎం పార్టీలో అంబాల పోషాలు కృషి ఎనలేనిదని కొనియాడారు. 1969 నుండి నేటి వరకు ప్రజా సమస్యల ధ్యేయంగా పోరాటాలు నిర్వహించాడని తెలిపారు. ప్రజల కోసం కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పరితపించే మహా నాయకుడు పోషాలు అని పేర్కొన్నారు. అనేక సందర్భాల్లో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నాడని అనేక కేసులను ఎదుర్కొని జైలు జీవితం అనుభవించాడని తెలిపారు. సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఆయన కృషి ప్రశంసనీయమని తెలిపారు. ములుగు జిల్లాలో కూలి రెట్లు, ఇంటి స్థలాలు, దున్నేవాడికే భూమి కావాలని అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని తెలిపారు .కమ్యూనిస్టు పార్టీలో సైద్ధాంతిక నిబద్ధతకు కట్టుబడి కృషి చేశాడని ఎన్ని కష్టాలు వచ్చినా ఉద్యమమే ఊపిరిగా పని చేశాడని తెలిపారు .అలాంటి మహా నాయకుడిని సిపిఎం పార్టీ కోల్పోవడం బాధాకరమని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ,ఎండి దావూద్ రత్నం రాజేందర్. జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి ,గొంది రాజేష్, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, పసర గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు మండల కమిటీ సభ్యులు ఉపేంద్రచారి,కొట్టే కృష్ణారావు, గుండు రామస్వామి కాప కోటేశ్వరరావు ,గుండు లెనిన్,సదానందం, గోపిశెట్టి ఐలయ్య , మారబోయిన సారయ్య, సూర్యనారాయణ, వంక నాగేష్ , మహేందర్ ,శాఖ కార్యదర్శి పురుషోత్తం,రమేష్ ,పల్లపు రాజు, బ్రహ్మాచారి ,గొర్ల శ్రీను ,రాజేశ్వరి, అశోక్ సువర్ణ , సులోచన ,సమ్మక్క, సిరాజ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఎస్పీ . శబరీష్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం రివార్డ్ అందజేత.

### పసర ఉత్తమ ఎస్.హెచ్.ఓ, అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గురువారం ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ చేతుల మీదుగా ఉత్తమ పసర ఎస్ హెచ్ ఓ అచ్చు కమలాకర్ కి 25 వేల నగదు రివార్డ్ ను అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ, నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరి చినని, నేరాలను చాకచక్యంగా పరిష్కరించిన గుర్తించి, నగదు బహుమతి రివార్డులు అందజేయడం జరిగిందని అన్నారు. గంజాయి నియంత్రణ, దొంగతనాలు నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం, పశువుల అక్రమ రవాణా అడ్డుకోవడం, పిడిఎస్ రైస్ అక్రమంగా తరలించేవారిపై కేసులు నమోదు చేయడం,పసర పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని అయినా తెలిపారు. అదేవిధంగావిధి నిర్వహణలో సహకరించిన, స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రివార్డు అందుకున్న ఎస్ఐకి ములుగు డి.ఎస్.పి ఎన్. రవీందర్ , పసర సిఐ గద్ద . రవీందర్ , పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు స్థానికులు అభినందనలు తెలిపారు.

# ఎన్డీపీఎస్ చట్టంపై అవగాహన సదస్సు

### ఎస్పీ డా.శబరీష్.పి, ఐపిఎస్.





**ములుగు జిల్లా క్రైమ్,ప్రభాత వార్త:** ములుగు జిల్లా పోలీసు అధికారులకు ఎన్డీపీస్ చట్టం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వినతి మేరకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో యొక్క డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు డీఎస్పీ నర్సింగరావు ములుగు వచ్చి, చట్టం పైన అవగాహన కలిగించారు. చట్ట ప్రకారం అనుసరించవలసిన నియమ నిబంధనలు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈసాక్ష య అప్లికేషన్ గురించి, విచారణలో దాని ఉపయోగం గురించి వివరించారు. తదనంతరం విచారణ అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానమిచ్చి సందేహ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి, ఐపిఎస్ మాట్లాడుతూ తాను అడగగానే ములుగు జిల్లా కు డీఎస్పీ పంపిన సందీప్ శాన్డిల్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు కు వచ్చి జిల్లా అధికారులకు చట్టంపై అవగాహన కలిగించిన డీఎస్పీని అభినందించారు. మన జిల్లాలో ఎన్డీపీఎస్ కేసుల విచారణలో నియమ నిబంధన ల ప్రకారం నడుచుకోవాలని, కేసులలో నేరస్తుల కు శిక్ష పడే విధంగా కృషి చేయాలనారు.ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రమేష్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సీఐ ములుగు శంకర్, సిఐ వెంకటాపురం బి కుమార్, సిఐ పస్రా రవీందర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ సతీష్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ మంగపేట టీవీఆర్ సూరి, ఎస్ఐ వాజేడు రాజ్ కుమార్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్, రైటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారుణ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయి.

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు దనసరి సూర్య.



**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** క్రీడలో శరీర దారుధ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగ పడతాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు దన సరి సూర్య అన్నారు, ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా గురువారం పసర క్రికెట్ టీమ్ సభ్యులకు టీ షర్టులను అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకొని మండలానికి మంచి పేరు సాధించాలని సూర్య సూచించారు,

# హిందూ ముస్లింలు భాయ్ భాయ్ రంజాన్ పర్వదినం ఎంతో పవిత్రమైనది

### మతసామరస్యతకు పాటుపడుతున్న సర్వర్ అహ్మద్

లక్ష్మీ మ్రదేవి పేట ఇఫ్తార్ విందులో పాల్గొన్న ట్రైనీ ఎస్సైలు చంద్రశేఖర్, నరేష్

**వెంకటాపూర్, మార్చి 27 ప్రభాతవార్త** హిందూ ముస్లింలు బాయ్ బాయ్ గా కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఉండాలని వెంకటాపూర్ ట్రైనీ ఎస్సైలు చంద్రశేఖర్, నరేష్ లు అన్నారు. లక్ష్మీ మ్రదేవి పేట గ్రామంలో మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సైలు చంద్రశేఖర్, నరేష్ లు మాట్లాడుతూ, భారతద్నేశ లౌకిక రాజ్యమని ఈ దేశంలో అన్ని మతాలవారు సుఖ జీవనం గడిపే విధంగా రాజ్యాంగంలో పేర్కొనబడిందని అన్నారు. హిందువులు ముస్లింలు అందరూ కూడా కలిసికట్టుగా ఉండాలని వారు కోరారు. వెంకటాపూర్ మండలంలో మతసామరస్యతకు పాటుపడుతున్న సర్వార్ అహమ్మద్ అభినందనీయుడని వారన్నారు. ఉపాధ్యాయుడిగా సామాజిక కార్యకర్తగా, ముస్లిం మైనారిటీ పెద్దమనిషిగా వ్యవహరిస్తున్న సర్వర్ అహ్మద్ సమాజానికి చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేటెడ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం ముస్లిం పెద్దలు ఉస్మాన్ అలీ, అబిసేటు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి శ్రీశ్రీశ్రీ కొండలమ్మ తల్లి జాతర మహోత్సవము

**-కోరుకున్న భక్తులకు కోటివరాలిచ్చే కొంగుబంగారంగా వెలిసిన కొండలమ్మ తల్లి**

**-ఎడ్లబండ్ల ప్రభలతో భక్తుల మొక్కులు చెల్లింపు ఆనవాయితీ**

**-నేటి నుండి నాలుగు రోజులపాటు జరిగే జాతరలో భక్తులకు ఏర్పాట్లు పూర్తిచేసిన స్థానిక ఆలయకమిటీ**




గార్ల, మార్చి27 ప్రభాతవార్త: ప్రతీయేటా తెలుగు సంవత్సరాధి ఉగాది పర్వధినాన్ని పురష్కరించుకొని పాల్గుణ బహుళ త్రయోదశి నుండి నాలుగు రోజులపాటు జాతరను వైభవంగా జరుపుకొనుట ఇచ్చటి ఆనవాయితీ. మానుకోట జిల్లా గార్ల పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో పినిరెడ్డిగూడె ం గ్రామ సమీపంలో వెలసిన అశేషభక్తుల ఇలవేల్పుగా పేరు గాంచిన కొండలమ్మ తల్లికి నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో జాతరను నిర్వహిస్తారు. మండలం చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలే కాకుండా చుట్టూ ఉన్న నాలుగు జిల్లాలైన ఖమ్మం, మానుకోట, వరంగల్, నల్గొండ, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలే కాకుండా హైద్రాబాద్ నుండి సైతం భక్తులు జాతరకు వచ్చి మొక్కిన కోర్కెలను తీర్చిన తల్లిని భక్తిశ్రద్దలతో కొలుచుకొని వెళ్తుంటారు. ఈనెల28న శుక్రవారం భక్తులు ఎడ్ల బండ్లప్రభలతో ఆలయం చుట్టు తిరుగుతూ భక్తిశ్రద్ధలతో మొక్కులను తీర్చుకొంటారు. 29న శనివారం ఆలయంలో పూర్ణకుంభాలతో దీపారాధన జరుగును. 30న ఉగాధి పర్వధినాన ఆలయంలో అమ్మవారికి నైవేద్యాల సమర్పన, భక్తులతో ఆలయం పోటెత్తి అమ్మవారి దర్శనాలు తిరునాళ్ళు, భజన బృందంచే దేవతారాధన జరుపబడును. ముగింపు రోజైనా 31న ఆదివారం ఆలయం ప్రాంగణంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ కమిటి తెలిపారు. కొండలమ్మ చరిత్రలోకి వెళ్ళితే.. 14వ శతాబ్దికాలంలో కాకతీయులు ప్రతాపరుద్రుడు పరిపాలన కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. కాకతీయుల కాలంలో ఒకప్పటి ఓరుగల్లు ప్రస్తుత వరంగల్లులో నిర్మించిన వెయిస్థంబాలగుడి నిర్మాణ కాలంలోనే గార్లలోని కొండలమ్మ ఆలయాన్ని అదే శిల్పసంపదలతో నిర్మించారని చారిత్రక ఆధారాలున్నాయి, రాతిపై చెక్కబడిన సజీవశిల్పాల మాదిరిగా రాతిపైబొమ్మలు చెక్కడాలు శిల్పకళాసంపద భలే చూడముచ్చటగా ఉంటుందో శిల్పకళాఖండాలు ఆనాటి శిల్పిలకే సాధ్యమవుతాయి. ఉగాదిపర్వధినాన్ని పురష్కరించుకుని నాలుగు రోజులపాటు వైభవంగా జాతర నిర్వహించుటకు ఆలయకమిటీ అన్నిఏర్పాట్లు ముగించారు. భక్తుల కొంగుబంగారంగా విలసిల్లిన కొండలమ్మతల్లి తమకష్టాలు తీర్చాలంటు భక్తులు ఎడ్లబండ్లపై ప్రభలు కట్టుకుని జాతరకు వచ్చి ఆలయంచుట్టు ప్రదక్షణలు చేయడం ఇచ్చటి భక్తుల ఆచారం. ఈఆలయంలో త్రికూటాలయ శివాలయమైనప్పటికి కాకతీయుల ఆరాధ్యదైవంగా కొండలమ్మ ఆలయంగా పేరును మారుమ్రోగించి పిలవసాగారని, కొండలమ్మ తల్లికి నూరుఒక్కమంది అక్కాచెల్లెల్లు ఉన్నారని వారిలో కొండలమ్మ అందంగా ఉండటం మిగితా సోదరిమణులకు గిట్టక అందరు కలిసి సమీప పరిసరాలను తిలకించడానికి వెళ్ళి సమీప బావిలోకి నెట్టివేసారని అంతే కాకుండా పైకి రాకుండా ఎవరు కాపాడకుండా బావిపై పెద్దబండరాయితో కప్పారని ఆనాటి చరిత్ర చెబుతున్నట్లు అప్పటి నుండి కొండలమ్మ దేవతామూర్తిగా కొందరికి ప్రత్యక్షమై మొక్కులను తీర్చడంతో ఆనాటి నుండి అమ్మవారికి దీపారాధనలు చేస్తున్నారని మరి కొంతమంది చెప్పుకుంటున్నారు. మహ్మదీయుల కాలంలో జరిగిన దండయాత్రలో దేవాలయన్ని ద్వంసం చేశారని పలువురు పెద్దలు చెపుకుంటున్నారు. ఆధరణ కరువై కాలక్రమేనా ఆలయం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. కొండలమ్మతల్లి ఉన్న గుడిమాత్రమే కొంతపట్టులో ఉన్నట్లు మిగితా అంతా రాతికట్టడాలు స్థంబాలు కూలికుప్పగా ఉన్నాయి. గతంలో కొంత కాలం దీపదూప నైవేద్యాలు కరువైనాయని, ఇలా ఉంటే గ్రామాలకు కీడు జరుగుతుందని ఆనాటి నుండి గ్రామంలోని పెద్దలు ఆలయంలో నిత్యం దూపదీప నైవేద్యాలు జరిగే విధంగా చూస్తు గత51 సంవత్సరాలుగా ప్రతియేటా ఉగాధి పర్వదినాన జాతర జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు ఆలయకమిటి సభ్యులు చెపుతున్నారు. కాకతీయుల కళాఖండాలు కనుమరుగై పోకుండా గత చరిత్రను ఇమిడింప చేసేవిధంగా దేవాదయ శాఖాధికారులు శ్రద్దవహించి పూర్వవైభవాన్ని తీసుకరావాలని భక్తులు కోరుకుంటున్నారు.

## అయోమయంలో రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుదారులు

**-ప్రభుత్వ సర్వర్‌లో సాంకేతిక లోపం**

**-ఆందోళనలో ధరఖాస్తుదారులు**




బయ్యారం,మార్చి27,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఆసరా కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో లబ్ధి పొందేందుకు పలువురు బిసి, ఎస్సి, ఎస్టి, ఎస్సి సామాజిక వర్గాలకు కుల, ఆదాయ సర్టిఫికెట్‌ల మంజూరి కోసం తహశీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ధరఖాస్తు చివరి తేది ఏప్రిల్-5 కావడంతో కుల, ఆదాయ సర్టిఫికెట్‌లు ఓసిలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈడబ్ల్యూఎస్ మంజూరు కోసం తహశీల్దారు కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ సైట్ సాంకేతిక లోపంతో సరిగా పనిచేయకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. గడువును పెంచాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి విషయంపై తహశీల్దారు బి.విజయను వివరణ కోరగా రాజీవ్ యువ వికాస్ పథకానికి మరిన్ని ధరఖాస్తులు వచ్చాయని సిబ్బంది వాటిని విచారణ చేసి జారీ చేసే పనిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ సైట్‌లో సాంకేతిక లోపంతో సర్టిఫికెట్‌ల జారీ కొంత ఆలస్యం అవుతుందని తెలిపారు.

## వాటర్ ట్యాంక్ వద్ద పాములు: భయందోళనలో కాలనీవాసులు



చెన్నారావుపేట, మార్చి 27, ప్రభాతవార్త ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో పాముల పిల్లల గుంపు కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురైన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారు బీసీ కాలనిలో గురువారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాలనిలోని వాటర్ ట్యాంక్ సమీపంలో కిషన్ అనే వ్యక్తి పేరుకుపోయిన చెత్తను తొలగించారన్నారు. దీంతో అక్కడే పాము(నీరుకట్టె) కనిపించగా దాన్ని చంపేశాడన్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడికి చేరుకొని పరిసర ప్రాంతాలు పరిశీలించి చెత్తాచెదారాన్ని తీసివేయగా పాము పిల్లల గుంపు కనిపించిందన్నారు. మొత్తం 21 పాము పిల్లలు అక్కడే ఉన్నాయన్నారు. వాటన్నింటిని చంపి దూరంలో పడవేశాడన్నారు. కాగా ఒక్కసారిగా పాము పిల్లల గుంపు కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అలాగే వాటర్ ట్యాంక్ వద్ద చెత్తాచెదారం మట్టి కుప్పలు, పిచ్చి చెట్లు పేరుకుపోయాయన్నారు. ఇంత అద్వానంగా మారిన గ్రామ పంచాయతీ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జెసిబితో పనులు... దెబ్బతిన్న బీటిరోడ్డు..

చెన్నారావుపేట, మార్చి 27, ప్రభాతవార్త మనుషులు చేయాల్సిన పని జెసిబి యంత్రంతో చేస్తుండటంతో పది



కాలాల పాటు ఉండాల్సిన బీటి రోడ్డు దెబ్బతిన్న దుస్థితి మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ సమీపంలో గతంలో జల్లి గ్రామాన్ని కలుపుతూ ఎల్లాయిగూడెం మీదుగా పాపయ్యపేట వరకు డబుల్‌రోడ్డును నిర్మించారు. కాగా రెండు రోజుల క్రితం ఎల్లాయిగూడెం, పాపయ్యపేట మధ్యలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటాల్సి ఉంది. ఇందుకు గాను గుంతలు కూలీలు తీయాల్సి ఉండగా జేసిబి యంత్రంతో తీయించారన్నారు. దీంతో రోడ్డుపై జెసిబి ఉండటం వల్ల పాడైపోయిందన్నారు. సంబంధిత అధికారుల నిర్వాకం మూలంగానే ఇలా జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల వాసులు కోరుతున్నారు.

## ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

గణపురం మార్చి 27 ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు వివిధ కృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాట్ లోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు తల్లిదండ్రులు పిల్లలమెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రైమరీ టీచర్ సహాయంతో యజమాన్యం కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులకు ఎల్ కేజి యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేశారు పాఠశాల ప్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్ ని సాధారణంగా ఆహ్వానించారు పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ సార్ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోల్యాదల్ల యాదగిరి గౌడ్ , పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, మార్చి 27, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని గిర్నబావి జిఆర్‌బి ఫంక్షన్ హాల్లో గురువారం రాజీవ్ యువ వికాస పథకంపై సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుద్యోగ యువతి యువకులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఎస్టీ, బీసీ,మైనార్టీల కార్పోరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 6వేల కోట్లతో ఈ పథకాన్ని తీసుకరావడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేదలకు రాజీవ్ యువ వికాస పథకం వరం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రెల్ల బాబు, మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, నాయకులు దజ్యా నాయక్, వేముల ఇంద్రదేవ్, ఇంగోలి రాజేశ్వర్ రావు, ఒలిగే నరసింగరావు, మాదాటి సాంబయ్య, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, కోతి మమత, సుజాత, బోమ్మినేని భరత్, డ్యాగం శివాజీ, సుకినే నాగరాజు, కూరతోట సురేష్, అజ్మీర తిరుపతి, అల్లాపురం ప్రదీప్, ఆడేపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొన్రా కార్పస్ మొక్కలను నిశేదించాలి

నల్లబెల్లి, మార్చి 27, ప్రభాతవార్త కార్భన్‌డైక్సైడ్ విడుదల చేసే కొర్రా కార్పస్ మొక్కలను నివారణ చర్యలను తీసుకోవాలని టిడివివి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. గురువారం నల్లబెల్లి మండలంలోని సబ్ పోస్టు ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాకు విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలోని నర్సరీలలో కొన్రా కార్పస్ మొక్కల వల్ల కార్భండైక్సైడ్ విడుదల అవుతుంది దీన్ని పిల్చుకునే ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి విషయాన్ని పరిశీలించిన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ క్యాక్రమంలో రవి, సుభాష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆర్థిక పురోభివృద్ధికి శాస్త్రీయ సాంకేతిక పద్ధతులు వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ కలెక్టరేట్ మార్చి 27, ప్రభాతవార్త: రైతులు వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను వినియోగించి అధిక రాబడి పొంది ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ లోని రంగషాయిపేట ఎస్ కే ఫంక్షన్ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ముగింపు సమావేశానికి గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆధునికమైన విత్తనాలు, తగినంత విద్యుత్ సరఫరా సులభతరమైన మార్కెట్ అందుబాటులో పొందేటట్లు చూసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈలాంటి రైతు ఉత్పాదక మేళాలు రైతుల్లో కొత్త అధ్యాయానికి బాటపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తాయని అన్నారు. మండలాల్లో కూడాఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ మేళా ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఎఫ్ పి ఓ లు అభివృద్ధి సాధించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించేలా ఒక ఎఫ్ పి ఓ తయారుచేసిన టీ కప్పుల మాదిరిగా వినూత్నంగా ఆలోచించి ఆవిష్కరణ చేయాలని అన్నారు. రైతు ఉత్పాదక సంస్థల ద్వారా రైతులు ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ 2025 కుతెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 40 కి పైగా ఎఫ్ పి ఓ లు !! వ్యవసాయ అనుబంధ శాఖలు 10కి పైగా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. సాంకేతికత బదిలీలో భాగముగా వివిధ విషయ నిష్ణాతులు , ఎఫ్ పీ ఓ లకు రైతు ఉత్పత్తి దారు సంఘాల స్వావలంబన, వ్యవసాయ అనుబంధ రంగాలలో పాటించవలసిన మెలకువలు, వివిధ రుణ సదుపాయములపై అవగాహన, బాంకు లింకేజ్, విభిన్నతతో, వైవిధ్యంగా ఎఫ్పీ వోలు చేపట్టవలసిన కార్యక్రమాలు, కార్యచరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి పథకాలు వాటి సద్వినియోగం, వివిధ శాఖలకు చెందిన విషయ నిష్ణాతులతో అనుసంధానం తదితర అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి సంగీతలక్ష్మి శ్రీ, సంఘటితంగా నిర్వర్తించవలసిన కార్యక్రమాలు,... జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయం పౌల్ట్రీ, పశువుల మరియు గొర్రెల పెంపకం పైన....ఆపేడ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పెద్ద స్వామి, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ మరియు ఎగుమతి తదితర అంశాలపై, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ శరత్ బాబు, విత్తన ఉత్పత్తి, వివిధ లైసెన్సులు పొందే ప్రక్రియ, హిందుస్థాన్ ఇండియా లిమిటెడ్, వెంకట సుధాకర్ సురక్షిత పురుగుమందుల వాడకంపై అవగాహన, సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ శ్రీనివాస్ ... మార్కెటింగ్ లింకేజీ పైన అవగాహన, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఉమా రెడ్డి, వ్యవసాయ సాగులో అధునాతన పద్ధతులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వరంగల్, అధ్యక్షులు రవీందర్ రెడ్డి వాణిజ్య అంశాల పైన,... కరాని రాజేష్, ఎండుమిర్చి ప్రాసెసింగ్, విలువ జోడింపు, ఎగుమతుల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ మేళలో వివిధ ఏఫ్ పీ ఓలు 40 స్టాళ్ళుఏర్పాటు చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్టాల్ నిర్వాహకులకు. కలెక్టర్ చేతుల మీదుగ్స్ ప్రథమ, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు అందించడం తో పాటు 37 స్టాళ్ల ఎఫ్ పీ ఓ ప్రతినిధులకు సర్టిఫికెట్లు0 మరియు మెమొంటోలు కలెక్టర్ ప్రదానం చేశారు. ఈ మూడు రోజుల మేళాలో సుమారు 40 ఎఫ్.పి.ఓలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయని, విక్రయించాయని, దాదాపు 2500 మంది రైతులు ఈ మెళను సందర్శించారు. సుమారు లక్షన్నర రూపాయల ఎఎఫ్ పీఓల ఉత్పత్తులు స్టాళ్లలో అమ్మకం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి( డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్) రమన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్రావు, నాబార్డు ఏజీఎం రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ వరంగల్ రాజు, కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, మామునూరు రాజన్న, జిల్లాకు చెందిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల, క్లస్టర్ మరియు గ్రామస్థాయి అధికారులు, 600 మందికి పైచిలుకు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# టీఆర్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక.

శాయంపేట, మార్చి 27, (ప్రభాతవార్త) తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టీఆర్పీఎస్ ) మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రం లోని చేనేత సహకార సొసైటీ లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సామల మధుసూదన్ ఇటీవల ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా వావిలాల వేణుగోపాల్ ప్రసాద్, కందగట్ల ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బాసని చంద్రమౌళి, గుర్రం అశోక్, ప్రధాన కార్యదర్శి సామల రవీందర్, కోశాధికారిగా " రంగు శ్రీధర్ " ,సహాయ కార్యదర్శులు బడుగు రవీందర్, బాసని సదాశివుడు, కార్యనిర్వాహకులు బాసని నాగభూషణం, సోషల్ మీడియా ఇంచార్జిలు బడుగు అశోక్, దాసి శ్రావణ్ కుమార్, ముఖ్య సలహాదారులు పల్నాటి జలేందర్, బాసని లక్ష్మీ నారాయణ, బూర ఈశ్వరయ్య, సామల మల్లయ్య, బాసని కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర నాయకుడు బాసని చంద్ర ప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్తో పాటు పలువురు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, గ్రామాలలో సంఘ సభ్యత్వాలు చేయించాలని సభ్యత్వ పుస్తకాలను గ్రామ కమిటీలకు అందజేశారు. పద్మశాలి సంఘం సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.




# నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ లో నగరానికి చోటు దక్కడం హర్షణీయం

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

## దేశవ్యాప్తం గా ఎంపిక చేసిన 9నగరాల్లో నగరానికి దక్కిన స్థానం



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్2 లో నగరానికి చోటు దక్కడం హర్షణీయం అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ డబ్ల్యు ఆర్ ఐ ప్రతినిధులతో బల్దియా ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని నిర్వహించిన ప్రజెంటేషన్ ను వీక్షించి సమర్థవంతం నిర్వహించుటకు తగు మార్పులు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గతం లో నర్సింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్1 లో భాగం గా బల్దియా చక్కటి ప్రతిభను కనబరచి పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి ప్రతిభను పరిగణలోకి తీసుకొని ఫేజ్2 లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 9 నగరాల్లో జీ డబ్ల్యూ ఏం సి మరో మారు ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. ఫేజ్ 2 లో భాగం గా నగరం లో చేపట్టాల్సిన పనులను డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శిస్తూ ఏర్పాటు చేయాల్సిన మోడల్ పార్క్ లను వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో నియోజక వర్గానికి ఒక మోడల్ పార్క్ ఏర్పాటు చేసే విధం గా ఉండాలని పలు మార్పులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ కార్తీక్ రెడ్డి ఏ ఈ రాగి శ్రీకాంత్ డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు తదితరులు

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**స్వశక్తి మహిళలతో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించండి.**

**రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించండి.**

**మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు ప్రాధాన్యతనివ్వండి.**

**నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి.**

**స్టిచింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి.**

**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు.**

**సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీరాష్ట్ర**

## పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.

వరంగల్ కలెక్టరేట్ మార్చి 27 ప్రభాతవార్త: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆడర్లతో స్కూల్ యూనిఫామ్ అందించే విధంగా చర్యలు ఉండాలని అంతేకాకుండానవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యక్రమాలను సెర్ఫ్ సీఈఓ డి. దివ్యదేవరాజన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణిలతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా



ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతి పాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి,సంబంధిత శాఖల అధికారులు

జనగామ వార్త

# హామీల అమలు - సమస్యలపరిష్కారంకోసం ధర్నా

బచ్చన్నపేట, మార్చి 27 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల పథకం వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా మండలంలోఉన్న ప్రజానీకం స్థానికం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం తాసిల్దార్‌కి అందచేశారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు




ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసి ఇల్లు కట్టి ఇవ్వాలని రేషన్ కార్డు లేని కుటుంబాలకు కొత్త రేషాన్ కార్డులు వెంటనే ఇవ్వాలని పింఛన్లు వెంటనే ఇవ్వాలన్నారు. గ్రామాలలో మౌళిక వసతులు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వసతులు కల్పించాలని సిసి రోడ్లు అలాగే వీధిలైట్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే మండలంలో వరిపంట పొలాలు వేలఎకరాలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరి ంచారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, మిన్నలాపురంఎల్లయ్య, బైరగోని బలరాములు, ఇంజ ఎల్లయ్య, గోలకొండ ఈదమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ వార్షికోత్సవం

తరిగొప్పుల, మార్చి27 ప్రభాతవార్త:



తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శ్రీ చెన్నకేశవ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను మంగళ, బుధ, గురువారాలలో మూడు రోజులుగా పురోహితులు చెప్యాల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున బలిప్రధానం, కలషోద్వాసన, యజ్ఞపూర్ణాహుతి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహాఅన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

## జనగామ బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా హరిప్రసాద్‌యాదవ్**

**- ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ**

జనగామటౌన్, మార్చి 27 ప్రభాతవార్త :





జనగామ బార్ అసోసియేషన్‌కు గురువారం పూర్తి కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దండెబోయిన హరిప్రసాద్ యాదవ్ తో పాటు పలు పదవులు ఏకగ్రీవం కాగా, గురువారం ప్రధానకార్యదర్శి, కార్యవర్గ సభ్యుల ఎన్నికకు సంబంధించి పోలింగ్‌ను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి రామకృష్ణ, మన్నె సత్తయ్య పోటీ పడగా పాలకుర్తి రామకృష్ణ 28ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కార్యవర్గ సభ్యులుగా బి.చరణ్, ఎన్.శ్రీమన్ ఇ.జోష్ణ, రవికుమార్, కె. దాసు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీరామ్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు దొమ్మాటి సురేష్, గుండెల్ని రాజశేఖర్ యాదవ్ తెలిపారు.

– జనగామ బార్ అసోసియేషన్ పూర్తి కమిటీ..: జనగామ నూతన బార్ అధ్యక్షులుగా దండబోయిన హరిప్రసాద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఇరిగి అశోక్, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీగా చాట్ల నర్సింగరావు, కోశాధికారిగా ఏ, బాలరాజు, లైబ్రరీ సెక్రెటరీగా సయ్యద్ అన్వర్ ఉల్లా అస్మి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా రెడ్డబోయిన రాజు, మహిళా కార్యదర్శిగా కె.సునీత రాణి ఎన్నికైనట్లు ప్రకటించారు.

## చలివేంద్రం ప్రారంభించిన డీపీవో

బచ్చన్నపేట, మార్చి 27 ప్రభాతవార్త :




బచ్చన్నపేట మండలంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయంల సముదాయంలో గ్రామపంచాయతీ బచ్చన్నపేట ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జరిగిన చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి స్వరుపారాణి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమాలంలో ఎంపిడివో మల్లికార్జున్, సూపరింటెండెంట్ శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పంకజం, పంచాయతీ కార్యదర్శులు నర్సింహచారి, ప్రశాంత్ ఆచారి, దేవిప్రసాద్, రుబీనా సుల్తానా, భరత్, రాజశేఖర్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## తిరిగి వాయిదాపడిన నర్మెట అంగడివేలం

నర్మెట, మార్చి 27 ప్రభాతవార్త :



నర్మెట మండలకేంద్రంలో ప్రతీ బుధవారం నిర్వహించబడే అంగడికి వేలంపాట నిర్వహించగా సర్కారు ధర రానందున తిరిగి వేలంపాటను వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను ఈనెల 25వ తేదీ వేలంపాట నిర్వహించగా పాటదారులు ఎవరూకూడా పాల్గొనందున తిరిగి ఈనెల 27వ తేదీన నిర్వహించడం జరిగిందని, కాగా, తైబజార్‌కు పులిరాజు 1.25లక్షలు పాటపాడగా, ప్రజ్ఞాపురం కరుణాకర్ రూ.1.24లక్షలు పాట పడగా సర్కారు ధర రానందున వేలం పాటను తిరిగి ఈనెల 29వ తేదీకి వాయిదా వేసినట్లు జీపీ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 28(శుక్రవారం) ఏదైనా జాతీయ బ్యాంకులో పంచాయతీ కార్యదర్శి పేరుపై రహదారి వేలంపాటకు రూ.80వేలు, తైబజార్‌కు రూ.30వేలు డీడీ తీసి గ్రామపంచాయతీ కార్యాలయంలో సాయంత్రం 5గంటల లోపు అందచేసి వేలం టెండర్ షెడ్యూల్ పొందాలని కోరారు.

## ఫాస్టర్ మృతిపై ఆందోళన

తరిగొప్పుల మార్చి 27 ప్రభాతవార్త :



ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపట్ల సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ సభ్యులు పాస్టర్ మృతిపై శాంతిర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫాస్టర్ ప్రవీణ్ మృతి యాక్సిడెంట్ కాదని, అనామానాస్పదంగా ఉందన్నారు. అతడి మృతిపై త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. దుండగులకు శిక్ష పడేంత వరకు పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తాయని, ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శామ్యూల్ కరుణాకర్, దామెర థామస్, చింతల కుమార్, ఖాతా దానియేలు, దామెర మైఖేల్, యాటిల్లి ఏసుదాస్, చింతల కర్ణాకర్, ప్రతాప్, బాబు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 27 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని చాగల్ గ్రామంలో ఘోర రోడ్డుప్రమాదం సంఘటనలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన నెలకొంది. ఈసంఘటనలో రోడ్ల మధ్య ఉన్న మొక్కలకు నీళ్లు పడుతున్న వాటర్ ట్యాంకర్‌ను వెనుకాల నుంచి లారీ ఢీకొనడంతో ప్రమాదంలో రాఘవాపూర్ గ్రామానికి చెందిన బండ హరీష్(35) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాగా, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలని ధర్నా

రఘునాథపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :




ఎండిన పంటలకు నష్టపరిహారం ఎకరాక రూ.50వేలు ఇవ్వాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీల హామీ అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం రఘునాథపల్లి సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయంముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం స్థానిక తహసిల్దార్ అందచేశారు. అనంతరం మండల కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఆరుహామీలు నెరవేర్చడం లేదని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం. కొత్త పెన్షన్లు. ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం, రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక సమస్యలైన డ్రైనేజీ, వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని, అలాగే సాగునీరు అందక రైతుల వరిపొలాలు ఎండిపోయాయని ఎండిన పంట పొలాలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు. దేవాదుల కాలువల పనులను వెంటనే పూర్తిచేసి రైతుల పంటపొలాలకు నీరు అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండలసీనియర్ నాయకులు భీమగోని చంద్రయ్య, వంగ సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కాసాని పుల్లయ్య, మైలారం వెంకటేశ్వర్లు, పొదల లవకుమార్, నామాల గిరి నాయకులు పాల్గొన్నారు.

## రవికి ఘననివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :



కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులతో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గ్రామ పంచాయతీవర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర
# 2వ మహాసభను విజయవంతం చేయండి

నర్సంపేట, మార్చి 27, (ప్రభాతవార్త)

ఏప్రిల్ 5న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీవర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయండి అని గురువారం నర్సంపేట మండలం మహేశ్వరంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి అద్దూరి రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(టియుసిఐ అనుబంధం) గ్రామ పంచాయతీ కార్మికులకు అండగా నిలిచి వాళ్ల సమస్యలు, డిమాండ్ల సాధన కోసం



ఉద్యమిస్తున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,7 69 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సుమారు 60వేల మంది కార్మికులు మల్టీవర్పస్ విధానంలో 9500జీతంకే పని చేస్తున్నారన్నారు. ఇది కాంట్రాక్ట్ జీఓ ప్రకారం కాదు. ఔట్సోర్సింగ్ జీఓ ప్రకారం కాదు, ఏ జీఓలు వర్తించని వారికోసం జిల్లా కలెక్టర్లు నిర్దేశించిన వేతనం కూడా పంచాయతీ కార్మికులకు అందట్లేదన్నారు. గతంలో బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తక్కువ జీతాలు ఇస్తున్నందుకు సిగ్గుపడటం లేదన్నారు. పతంగి రాజు, దడిగోప్పుల రవి, రమేష్, రాజు, అశోక్, శారీ, జవహర్లాల్, శ్రీను పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, మార్చి 27, (ప్రభాతవార్త)

నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ నూతన కమిటీ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజ్మీర్ తిరుపతి అధ్యక్షతన గురువారం జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తార్ శేఖర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల రాజిరెడ్డి, ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షులు బేతి భరత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వక్కల అయ్యప్ప, ఉపాధ్యక్షులుగా పిండి రాజు, దోలె ఆకాష్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సందీప్, కోశాధికారిగా జినుకల సాంబయ్య, సహాయ కార్యదర్శిగా గౌరి అనంతరెడ్డి, కార్యదర్శిగా నల్లబెల్లి అజయ్, కార్యవర్గ సభ్యులుగా దూలం చరణ్, ఈర్ల సాయినాద్, ఈర్ల భరత్‌లు ఎన్నికయ్యారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో గీతాంజలి డిజి ప్రైమరీ విద్యార్థుల ప్రభంజనం

నర్సంపేట, మార్చి 27, (ప్రభాతవార్త)



నవోదయ ప్రవేశ పరీక్ష 18 జనవరి 2025రోజున జరిగిన పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయి. ఇట్టి ఫలితాల్లో నర్సంపేట పట్టణంలోని డిజి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు పి.అభిరామ్, కె.అశ్విత మరియు వి.హిమబిందులు అర్బన్ విభాగంలో సీట్లు సాధించారని చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కష్టపడితే ఎప్పటికైనా ఫలితం దానంతట అదే వస్తుంది అనే దానికి నిదర్శనం మన విద్యార్థులు సాధించిన విజయం అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య రావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, ఇంచార్జి జాగృతి, మ్యాథ్స్ ఉపాధ్యాయులు రాజు, అశోక్, చిరంజీవి, సౌమ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కష్టపడ్డ ప్రతి విద్యార్థికి, ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లిదండ్రుల అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి దరఖాస్తు

నర్సంపేట, మార్చి 27, (ప్రభాతవార్త)

వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-25(ఎస్ఎంఏం)లో భాగంగా నర్సంపేట డివిజన్‌కి గాను, రాయితీపైన యంత్ర పరికరాలు కేటాయించడం జరిగిందని నర్సంపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే.దామోదర్ రెడ్డి తెలిపారు. లక్ష రూపాయలకు పైగా ధర ఉన్న పనిముట్లను జిల్లా స్థాయి కమిటీ ఎంపిక చేయనున్నదన్నారు. వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులు దరఖాస్తు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, రైతు వాటా డీ డీ, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మహిళల పేరుతో ఉన్న పట్టాదారు పాసుబుక్కు(రెవెన్యూ మరియు అటవీ హక్కుల పాస్ బుక్)లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని తేదీ 28.03.2025లోపు సంప్రదించగలరన్నారు.

## వాహనముల వేలం

నర్సంపేట, మార్చి 27, (ప్రభాతవార్త)

శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుందని నర్సంపేట ఎక్సైజ్ సీఐ ఆర్.నరేష్ రెడ్డి తెలిపారు. కావున ఈ వేలం పాటలో పాల్గొనదలిచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకోబోయే వ్యక్తిని కాపాడిన నెక్కొండ పోలీస్

నెక్కొండ, మార్చి 27, (ప్రభాతవార్త)



గురువారం ఉదయం 8గంటల ప్రాంతంలో బానోతు రమేష్ కోమటిపల్లి తండా కేసముద్రం మండలం అనే అతను ఇంట్లో గొడవపడి నెక్కొండ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న పట్టాలపై మీద నుంచి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడానికి ట్రైన్ పట్టాల మీద వెళ్తుండగా 100 డయల్ రావడంతో వెంటనే కానిస్టేబుల్ సాంబయ్య మరియు హోంగార్డ్ రాజు వెంటనే వెళ్లి అతనిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి అతని పూర్తి వివరాలు తెలుసుకొని అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి అతని తల్లి అయిన బానోతు కమలమ్మ తండ్రి బానోతు భీమా భార్య సునీత కుటుంబ సభ్యులకు అతనిని అప్పజెప్పారని నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. వెంటనే స్పందించిన సాంబయ్య కానిస్టేబుల్ మరియు హోంగార్డు రాజును అభినందించారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నర్సంపేట, మార్చి 27, (ప్రభాతవార్త)



నర్సంపేట మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. నూతన అధ్యక్షునిగా కొడిదల సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కొంగిడి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి, సహాయ కార్యదర్శిగా దానరి అశోక్, కోశాధికారిగా దాస్యం రంగనాథస్వామి ఎన్నిక కాగా ఈసీ మెంబర్లుగా బోడ్డుపల్లి అజయ్, లౌద్య తిరుమల్ చౌహాన్, ఎం.ప్రభాకర్, ఎం.కృష్ణలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవిలు వ్యవహరించారు. ఇదిలా ఉండగా నూతన అధ్యక్ష కార్యదర్శులను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి సన్మానించారు.

## ముస్లిం కుటుంబాలకు దుస్తుల పంపిణీ

చెన్నారావుపేట, మార్చి 27, (ప్రభాతవార్త)

చెన్నారావుపేట మండల కేంద్రంలో పేద ముస్లిం కుటుంబాలకు దాతలు గురువారం బట్టల పంపిణీ చేపట్టారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు ఎండీ ఆయూబ్ ఆధ్వర్యంలో పలువురు పేద కుటుంబాలకు బట్టలను అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, వహీద్, ఉస్మాన్, గౌస్, ఇమామ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట మాజీ సర్పంచ్ గంగడి చంద్రారెడ్డి మృతి

### -మృతుడి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు

దుగ్గొండి, మార్చి 27, (ప్రభాతవార్త)

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగడి చంద్రారెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతుడి పార్థీవదేహానికి సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బోళ్ల సాంబయ్య పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఎలా మృతి చెందారో వివరాలు అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ పరామర్శలో సిపిఎం నాయకులు అక్కపెల్లి సుధాకర్, నల్లగొండ మొగిలి, పుచ్చకాయల కృష్ణారెడ్డి, పుచ్చకాయల నరసింహారెడ్డి, బోళ్ల కొమురయ్య, చల్లా నరసింహారెడ్డి, గంధం సాంబరాజు, మిట్టపల్లి రవి, మాస ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు అక్రమ అరెస్ట్ చేయడం సరికాదు

దుగ్గొండి, మార్చి 27, (ప్రభాతవార్త)



పోలీసులు మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం సరికాదని మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు 5సార్లు బిఆర్ఎస్ మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పాలకులకు ప్రభుత్వము పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇప్పించకుండా మాజీ సర్పంచులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం వ్యక్తిగత పూచీపై పోలీసులు వదిలిపెట్టారన్నారు.

# పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

*భూపాలపల్లి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయుటకోసం బడ్జెట్‌లో 15!! కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం భూపాలపల్లిలో నక్కా తిరుపతి అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూవిద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15!! కేటాయించాలని క్రమంగా దేనిని 20!!కు పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక కేంద్రీకరణ జరగాలని,



పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించి, ప్రతి తరగతికి ఒక టీచర్ చొప్పున 5గురు టీచర్లు, ఒక హెచ్‌యం ఉండేలా తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలను సమాంతరంగా నిర్వహించాలని, పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని, ఆరోగ్య సంరక్షణ పథకం అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఎంప్లాయీస్ జెఏసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. వేసవిలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి, ఉపాధ్యక్షులు మార్త రాజేందర్, తోట రమ, కోశాధికారి తిరుపతయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్ రమేష్ పాల్గొన్నారు.

## కేటీపీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు

### నూతన రీజనల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*గణపురం మార్చి 27 ప్రభాత వార్త*



మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం అధ్యక్షులు పి. మాధవరావు ఆధ్వర్యంలో రీజనల్ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలో కేటీపీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె రమేష్, కే రాజయ్య ,బి శంకర్ , సెక్రటరీగా సిహెచ్ అశోక్ అడిషనల్ సెక్రటరీగా జలపతిరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రీజనల్ కమిటీని కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ ,రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం.ఐలేష్ లకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ మాట్లాడుతూ... కేటీపీపీ లో నెలకొన్న సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లగా చీఫ్ ఇంజనీర్ నూతనంగా ఎన్నికైన రీజనల్ కమిటికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కట్ల సదయ్య , జిల్లా సెక్రటరీ మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఉమాదేవి, నూతనంగా ఎన్నికైన రీజనల్ కమిటీ అధ్యక్షులు సముద్రాల. రాజు,రీజనల్ సెక్రటరీ అశోక్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్,కోశాధికారిగా వేణుగోపాల్ రావు , కమిటీ సభ్యులు ఓ అండ్ ఎం ఆర్టీజన్,కార్మికులు పాల్గొన్నారు

## జవహర్ నవోదయకు ఎంపిక కావడం పట్ల హర్షం

*గణపురం మార్చి 27 ప్రభాతవార్త*

గణపురం మండల కేంద్రానికి చెందిన ఇంజపెల్లి వర్షంత్ జవహర్ నవోదయ విద్యాలయం మామునూరు వరంగల్ లో .సీటు సాధించడం పట్ల ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మండల కేంద్రానికి చెందిన ఇంజపెల్లి కిరణ్ సంజన,ల కుమారుడు ఇంజపెల్లి వర్షంత్ ఎంతో కష్టపడి చదివి సీటు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ , యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డిలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వర్షంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

### ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య

### ఘనంగా ఎల్ ఎఫ్ ఎల్ హెచ్‌ఎం తిప్పని కృష్ణమూర్తి పదవి విరమణ వేడుకలు


*గణపురం మార్చి 27 ప్రభాతవార్త*



పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. గురు వారం ధర్మరావుపేటలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన తిప్పని కృష్ణమూర్తి గౌడ్ పదవి విరమణ వేడుకలు మండల కేంద్రంలోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఆ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తిగా కృష్ణమూర్తి నిలుస్తారని అన్నారు. ఇంతకాలం కష్టపడి పనిచేసిన ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాక్షి ంచారు. సమావేశం అనంతరం వివిధ ఉపాధ్యాయ, సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు కృష్ణమూర్తి గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాలాజీ రవి సభా కార్యక్రమాలు నిర్వహించగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రాథమిక పాఠశాల గణపురం ప్రధానోపాధ్యాయులు దూలం కుమార్ స్వామి గౌడ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజమోళి రిటైర్డ్ డాక్టర్ శ్యాంసుందర్ మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ డి టీఎఫ్ బాధ్యులు వీరయ్య జెడ్పిహెచ్ఎస్ జంగేడు పీజీహెచ్ఎం అశోక్ , మామిండ్ల మల్లికార్జున గౌడ్, ఇమ్మడి వెంకన్న, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

*గణపురం మార్చి 27 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన బాలాజీ వినీషా సాయికిరణ్, దంపతుల కుమార్తె సాన్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా గురువారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన వినీషా సాయికిరణ్, దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

జయశంకర్ వార్త

## 16సెల్ ఫోన్ లను రికవరి చేసిన భూపాలపల్లి పోలీసులు

*భూపాలపల్లి క్రైమ్, మార్చి 27, ప్రభాతవార్త*



సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో భూపాలపల్లి పోలీసులు పోగొట్టుకున్న సెల్ ఫోను లను తక్కువ సమయంలో బాధితులకు అప్పగించారు. వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అట్టి వివరాలు పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నెంబర్ను వెబ్సైటులో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి 16 మంది ఫోన్లు రికవరీ చేసి వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రజలు తమ సెల్ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ కు సంబధిత వివరాలు వెబ్సైటులో వెళ్లి అందులో పూర్తిగా వివరాలు నమోదు చేసిన తరువాత వారి సెల్ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని, ఈ సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ నరేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ సెలూన్ కు వ్యతిరేకంగా నిరాహార దీక్ష

*భూపాలపల్లి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త*

నాయి బ్రాహ్మణుల నిరాహార దీభూపాలపల్లి జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు పందిళ్ళ రమేష్ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి సంపూర్ణంగా బంధు పిలుపునిచ్చి శాంతియుతంగా ర్యాలీ నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. పట్టణ నాయి బ్రాహ్మణ కుటుంబాలు 200 పేద కుటుంబాలు కులవృత్తి చేసుకుంటూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. మా నాయి బ్రాహ్మణ కులము గొప్ప సేవకులం మానవ జీవితంలో మానవుడు పుట్టిన దగ్గర నుండి మరణించే వరకు నిత్యం కార్యక్రమాలు కుటుంబ సభ్యులు లాగా చేస్తున్నాము. మంజూరు నగర్ లో కార్పొరేట్ సెలూన్ వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలి. భూపాలపల్లి జిల్లా మొత్తం గ్రామస్థాయి నుండి మండల స్థాయిలో బందు పిలుపు ఇవ్వడం జరిగింది సంపూర్ణంగా విజయవంతమైంది. గురువారం నిరాహార దీక్షలో బాగంగా మాకు మద్దతుగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్ , తీన్మార్ మల్లన్న టిం అధ్యక్షులు కవుటం రవి పటేల్, బీసీ సంఘం నాయకులు భీమనాథుని సత్యనారాయణ, పైడిపల్లి రమేష్, రజక సంఘం నాయకులు శోభన్ బాబు, ముంజంపల్లి మురళీధర్, బిజెపి పార్టీ నుండి టౌన్ అధ్యక్షులు గీస సంపత్, బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్ జిల్లా నాయకులు దుబ్బాక సంపత్, కురుమళ్ళ శ్రీనివాస్ మండల అధ్యక్షులు మంతెన భూమన్న సీనియర్ నాయకులు వంగపల్లి సుదర్శన్,, తంగళ్ళపల్లి జ్ఞానేందర్, మురహర శంకర్, చెన్న సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మురళినాయక్‌కు మంత్రిపదవి ఇవ్వాలి

**-ముత్యాలమ్మగుడిలో**

**పూజలు చేసిన శంతన్ రామరాజు**

మహబూబాబాద్ టౌన్,మార్చి27,(ప్రభాతవార్త): మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌కు మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బిసి నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి జనహృదయాలను గెల్చుకున్న గొప్ప నాయకుడు మురళినాయక్ అని కొనియాడారు. మంత్రివర్గంలో ఎమ్మెల్యే మురళినాయక్‌కు చోటుకల్పిస్తే ఈ ప్రాంత విద్య, వైద్యం, వ్యాపార, పర్యాటక కేంద్ర హబ్‌గా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. మానుకోట నడిబొడ్డున కొలువైన ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మానుకోటకు మంత్రిపదవి వరిస్తుందనే నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. నాయకులు గుగులోతు రాములునాయక్, సోమారపు వీరస్వామి, వీరు, వెంకటరెడ్డి, గోనె శ్యామ్, నరేష్‌రెడ్డి, సత్యం, సాయికిరణ్‌నేత, లాలయ్య, మల్లేష్, హన్మంతు, చక్రి, నారాయణ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామి ఉద్యోగులకు జీతాలు లేవు

బయ్యారం,మార్చి27,(ప్రభాతవార్త):



మండలంలోని జాతీయ ఉపాధిహామి పథకం కింద మండలంలో వందల మందికి పని కల్పిస్తున్న సిబ్బందికి గత మూడు నెలల నుండి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వందరోజుల పని కల్పించే ఏపిఓ, ఈసిలు, టిఏలు, సిఓలు, ఎఫ్ఏలకు తదితర సిబ్బందికి జనవరి మాసం నుండి నేటి వరకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ వేసవిలో పేద వర్గాలకు పని కల్పించి ఆ పనిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాల్సిన అధికారుల చేతిలో చిల్లిగవ్వ లేక ఇబ్బందులు పడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. జీతాలు లేకుండా ఉద్యోగం ఎలా చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని శాఖల్లో ఉద్యోగుల వలే తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

## అభివృద్ధి చేద్దామంటే సొంతవారే అడ్డుకుంటున్నారు

**-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి**

బయ్యారం,మార్చి27,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో సిసిరోడ్డు పనులకు మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ నిధుల నుండి మండలకేంద్రంలో అభివృద్ధి పనులకు అవకాశం ఇచ్చారని తెలిపారు. కార్యకర్తలకు సిసి రోడ్లకు సంబంధిత అధికారుల చేత ఎస్టిమేసన్ సిద్దం చేసుకోమని పనులు మొదలుపెట్టే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు నివేదిక తీసుకున్నారని ఎన్నికల కోడ్ నేపథ్యంలో పనులకు ఆటంకం కలిగిందని, మండల కాంగ్రెస్ నాయకులమని చెప్పుకొని తిరిగే సొంతపార్టీ నాయకులే కాకతీయ నగర్ కాలనీ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని బయ్యారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఆరోపించారు. సొంత పార్టీ నాయకులే తమపై కక్ష కట్టి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి అభివృద్ధి పనులు జరుగకుండా అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకొని అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించకుండా చూడాలన్నారు. ఎవరు అధైర్యపడొద్దని కాకతీయ నగర్ కాలనీ సిసి రోడ్డు పనులు తొందరలోనే పూర్తిచేస్తామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## ముస్లిం పెద్దల సమక్షంలో సమావేశం

మహబూబాబాద్ టౌన్,మార్చి27,(ప్రభాతవార్త):



జిల్లాకేంద్రంలోని మస్జిదే మహబూబియాలో గురువారం పట్టణంలోని అన్ని మసీద్‌ల పెద్దలు, రెండు ఈద్గా కమిటీల పెద్దలు ఇస్లాహే మాషేరా కమిటీ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ పట్టణంలోని పాతబజార్‌లోని ఈద్గాలో ఉదయం 9గంటలకు, కొత్తబజార్‌లోని ఈద్గాలో 9.30గంటలకు నమాజ్ చదువాలని నిర్ణయించారు. పట్టణంలోని రెండు ఈద్గాలలో మాత్రమే నమాజన చదువడం జరుగుతుందని, మసీదుల్లో నమాజ్ చదివే అవకాశం లేదని ముస్లిం ప్రజలందరు ఈ రెండు ఈద్గాలకు వచ్చి నమాజ్ చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఇక్బాల్, ఎం.డి అసద్ అలీఖాన్, ఎం.డి ఇబ్రహింఅలీ, ఎం.డి ఇస్మాయిల్, రహిం, నూర్ మస్జీద్, గౌసియా, ఫరీద్, అస్లాం ఖలీల్, అమీర్, ఫరూక్, ఖలీల్, జాకీర్ హుస్సేన్, సాబీర్, అహ్మద్, ముబీన్, షకీల్ ఫజల్, నజీర్ వాహెద్, అమీర్‌ఖాన్, యూసఫ్, శంషుద్దీన్, ఖలీద్, దస్తగిర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్,మార్చి27,(ప్రభాతవార్త):



మండలంలోని వి.యస్ లక్ష్మీపురం గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కోటా కింద ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో భాగంగా రావుల నర్సయ్య ఇంటి నుండి సింగ రమేష్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న తెలిపారు. ఆనయ వెంట బుచ్చయ్య, మహేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## గిరిజన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి27,(ప్రభాతవార్త):



మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో గిరిజన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40లక్షల మంది లంబాడిలు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడిల ఓటుబ్యాంకు కీలకపాత్ర పోషించిందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక గిరిజన నాయకులకు సముచిత స్థానం కల్పించలేదన్నారు. ముఖ్యంగా మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో గిరిజన జనాభా అధికంగా ఉన్నారని త్వరలో జరుగబోయే మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యేలు మురళీనాయక్, రామచంద్రునాయక్‌లలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని లేనియెడల దళలవారి ఆందోళన పోరాటాలకు సిద్దమవుతామని హెచ్చరించారు.

## ఎన్యుమరేటర్లకు రెమ్యునరేషన్ అందజేయాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి27,(ప్రభాతవార్త):



తెలంగాణ ప్రభుత్వం 2024లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో 15రోజుల పాటు ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహించి సర్వే విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించారని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ అన్నారు. వారికి చెల్లించాల్సిన రెమ్యునరేషన్ ఇంత వరకు చెల్లించలేదని, ఉపాధ్యాయులు సెలవు రోజుల్లో కూడా సర్వేలో విధులు నిర్వహించారని వాటికి సంబంధించి సిసిఎల్‌ఏస్ కూడా అందించలేదని తెలిపారు. వెంటనే వారికి రెమ్యునరేషన్ చెల్లించాలని కోరుతూ గురువారం సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట మిర్యాల సతీష్‌రెడ్డి, భూక్య రామోజినాయక్, యాస బాబురెడ్డి ఉన్నారు.

## 28న వైద్యఆరోగ్యశాఖలో ఉద్యోగాల మెరిట్ జాబితా విడుదల

మహబూబాబాద్ టౌన్,మార్చి27,(ప్రభాతవార్త): జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో నియమించుటకు గతంలో నిలిపివేయబడిన ఎంఎల్‌హెచ్‌పి, యంహెచ్ఎన్ స్టాఫ్ నర్సు, యన్ సిడి నర్స్ పోస్టులకు చెందిన మెరిట్ జాబితా విడుదల చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాను మహబూబాబాద్.తెలంగాణ.గౌ.ఇన్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. ఈ నెల 29నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

## మహిళా రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**-మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్**

మరిపెడ,మార్చి27,(ప్రభాతవార్త):



మరిపెడ మండలంలోని మహిళా రైతులు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రిక పరికరాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ 2024-25 పథకం ద్వారా వివిధ వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తు చేసే మహిళా రైతులకు భూమి పట్టా పాస్‌పుస్తకం ఉండాలని, ట్రాక్టర్ పనిముట్ల కొరకు అయితే ట్రాక్టర్ ఆర్.సి ఉండాలని, ఆధార్ జిరాక్స్‌తో పాటు దరఖాస్తు ఫారం నింపి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈ నెల 28లోగా అందజేయాలని తెలిపారు. మహిళా రైతుల్లో సన్నా, చిన్నకారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఎఈవోలను సంప్రదించాలన్నారు.

## చెట్టి జగన్నాధంకు నివాళులు అర్పించిన నాయకులు

బయ్యారం,మార్చి27,(ప్రభాతవార్త): సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ వెంకట్రాంపురం గ్రామ కమిటీ నాయకులు చెట్టి జగన్నాధం బుధవారం సాయంత్రం మరణించారు. విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మైల యాకన్న, రామచంద్రు, మురళిలు జగన్నాధం భౌతికకాయంమీద అరుణపతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చెట్టి జగన్నాధం గత 40సంవత్సరాలుగా పార్టీ నిర్వహించే ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పేదల పక్షాన నిలబడ్డాడన్నారు. వారి మృతి వారి కుటుంబానికే కాకుండా పార్టీ ఉద్యమానికి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఐఎఫ్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సారంగపాణి, వీరభద్రం, బండి ప్రభాకర్, నందగిరి సత్యం, నర్సింహరావు, సోమక్క, తిరుమలేష్, బిక్షం, ఉపేందర్, నరేష్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలి

నర్సింహులపేట,ప్రభాతవార్త:



డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల వెంట ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని డోర్నకల్ గడ్డపై అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఆషామాషి కాదని అధిష్టానం దీన్ని గుర్తించాలని కోరారు.ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు తప్పకుండా మంత్రి పదవి కేటాయించాలని కార్యకర్తలు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని అన్నారు.నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధులను టిపిసిసి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని కోరారు.

# జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి

## రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 27



రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా ఇనుగుర్తి మండల కేంద్రం వాసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50!! రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50!! రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర కోరారు

# కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు

## కమటం వెంకన్న

నరిసింహులపేట,ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా వంతడుపుల గ్రామాన్ని ఏర్పాటు చేసిందని ప్రభుత్వం గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు ఉంటే దీన్ని అమలు చేసే పంచాయతీ కార్యదర్శి నిరక్ష్యంతో ప్రజలకు అందే సంక్షేమ పథకాలు చీరలో జాబ్ ఏర్పడుతుందని పంచాయతీ కార్యదర్శి సంబంధిత మండల అభివృద్ధి అధికారి గ్రామ అభివృద్ధి పనులు పర్యవేక్షణ పై గ్రామంలో వచ్చి నాలుగు గంటలు వేచి ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి రాకపోవడంతో చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఈ విధంగా నిరక్ష్యమ్మించే పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి!

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 27 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థి ఇటీవల కేరళ రాష్ట్రంలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరానికి హాజరైన యాకూబ్‌ను గురువారం కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ కనకయ్య, శ్రీదేవి విద్యార్థిని అభినందించారు.

# సబ్సిడీపై యంత్రపరికాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, మార్చి27 ప్రభాతవార్త:



సబ్సిడీలపై యంత్ర పరికాలు పొందగోరుటకు మహిళా రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు గురువారం ఒక పత్రికా ప్రకటనలో కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఎస్ఎంఏఎం విభాగంలో మహిళా రైతులు ధరఖాస్తుల చేసుకోవడానికి అవకాశం ఉందని ఆయన పెర్కొన్నారు. బ్యాటరీ స్ప్రేయర్స్ జనరల్ కెటగిరిలో 4, ఎస్సి1, పవర్ స్ప్రేయర్స్ జనరల్4 ఎస్సి1, ఎస్టి1, రోటోవేటర్స్4, ఎస్సి1, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ జనరల్1, డిస్క్ హారో, ఎంబి ప్లవర్‌లు జనరల్3, ఎస్సి1 ఉన్నాయని తెలిపారు. మహిళ పేరుతో పట్టా పాసుపుస్తకం ఉండాలని, సన్న, చిన్నకారు రైతులకు ప్రాదాన్యత ఉందని, పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డుల జీరాక్సులను ధరఖాస్తులకు జతచేయాలని, ట్రాక్టర్ పనిముట్లకు ఆర్‌సి ధరఖాస్తులతో పాటు ఈనెల 28వ తేది వరకు ధరఖాస్తులను రైతువేధికలో అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు మండల వ్యవసాయ అధికారి, మండల విస్థరణ అధికారులను సంప్రదించాలని ఏఓ పెర్కోన్నారు.

# బీసీల పోరుగర్జన విజయవంతం చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 27 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేసిన తదనంతరం నాగరాజు మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులు ఢిల్లీకి చీమలదండు వలె తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్షం కాదని ఇది బీసీల సామాజిక హక్కు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ బీసీ కులగలను చేపట్టి డేడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించి పార్లమెంటుకు పంపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా బీసీల పైన ప్రేమను కనబరిచి బీసీ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింపజేసి బీసీల పక్షాన నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసర్చ్ స్కాలర్స్ రేగుల నరేష్ ,నామాల రవి స్వామి, బీసీ విద్యార్థి సంఘం మహిళా కన్వీనర్ జాహ్నవి, షైనీ, బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, గణేష్, శ్రీసాయి, వినోద్, అన్వేష్, అఖిల్, ప్రీతి, అపూర్వ, రక్షిత, నికిత, హరిప్రియ, అశ్విత, తను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఇఫ్తార్ విందు!

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 27 ప్రభాతవార్త :



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు కళాశాల క్యాంటీన్లో ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ ముస్లిం సోదరులు 45రోజులపాటు పవిత్రంగా జరుపుకునే పండుగలలో రంజాన్ చాలా ముఖ్యమైందని. కళాశాలలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామని హిందూ ముస్లిం, క్రిస్టియన్ సాంప్రదాయాలను గౌరవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ, డాక్టర్. అసీం ఇక్బాల్, డాక్టర్ ఫిరోజ్, ఆర్ట్స్ కళాశాల ఎన్జీవో సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్ కళాశాల బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# సైబర్ నేరగాళ్లు కాజేసిన రూ.80వేలు రికవరీ

నర్సింహులపేట,ప్రభాతవార్త



సైబర్ నేరగాళ్లు కాజేసిన రూ.80 వేలను రికవరీ చేసి బాధితుని ఖాతాలో జమ చేసినట్లు నర్సింహులపేట ఎస్ఐ సురేష్ గురువారం తెలిపారు.ఇటీవల కాలంలో మండల కేంద్రానికి చెందిన గుగులోతు రమేష్ ఖాతా నుండి నుండి సైబర్ నేరగాళ్లు రూ.80 వేలను తమ ఖాతాకు మళ్ళించుకున్నారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించి సైబర్ నేరస్థులను గుర్తించి వారి ఖాతాలను స్తంభింపజేసి డబ్బును సాంకేతిక ఆధారాల ద్వారా ఏ ఖాతాలకు మళ్ళించారో గుర్తించి ఆ ఖాతాల నుండి నగదును బాధితుని ఖాతాలో జమ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ మీ ఖాతాల నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే ఆలస్యం చేయకుండా డయల్ 1930కి ఫిర్యాదు చేయాలని సూచించారు.ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వారు పంపిన లింకులను తెరిచి మోసాలకు గురికావద్దని సూచించారు.అనతి కాలంలోనే డబ్బులను రికవరీ చేసిన ఎస్ఐ సురేష్ ను మండల ప్రజలు అభినందిస్తున్నారు. కానిస్టేబుల్ రమేష్ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ వికాస ను సద్వినియోగం చేసుకోవాలి

నరసింహులపేట,ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు ఒరుగంటి శ్రీకాంత్ అన్నారు గురువారం మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హారు గ్యారెంటీ పథకాలు అమలే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ప్రతిపక్ష పార్టీలు కేవలం రాజకీయ ఉనికి కోసమే ప్రజా ప్రభుత్వం పై నిందలు వేస్తుందని యువత రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కరెంటుతో చేపల వేట ప్రాణాంతకం

## విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్

నర్సింహులపేట,ప్రభాతవార్త

కరెంటుతో చేపల వేట ప్రాణాంతకమని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ అన్నారు.గురువారం మండలంలోని ఇటీవల కాలంలో రామన్నగూడెం,కొమ్ములవంచ గ్రామాల్లో చేపల వేటకు వెళ్లి మరణించిన కుటుంబాలను ఆయన పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ చేపల వేటకు వెళ్ళినప్పుడు విద్యుత్ వైర్ల వాడకం ప్రమాదకరమని విద్యుత్తో చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు.ఈ విషయాన్ని ఇతరులకు కూడా తెలియజేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు.కుటుంబానికి దూరమవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ మధుసూదన్,స్థానిక ఏఈ పాండు నాయక్,సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వేలం ద్వారా రూ.2.90 లక్షల ఆదాయం

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త



ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.2.90 లక్షల ఆదాయం సమకూరింది. గూడూరు ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 15 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను విక్రయించేందుకు ముందుగా ప్రకటించిన విధంగా గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో వాహనాల అమ్మకం ద్వారా రూ.2.49 లక్షలు, జీఎస్‌టి రూపంలో రూ.41832లు ప్రభుత్వానికి ఆదాయంగా సమకూరినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది ఈ వేలం ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్వరితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలకు వంటపాత్రల పంపిణి

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సంబంధించి అవసరమైన వంట పాత్రలను గురువారం పంపిణీ చేసారు. ఈమేరకు స్థానిక విద్యావనర ులకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలకు అంద జేసారు. ఈ సందర్భంగా ఎమ్ఈఓ రవికుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు అన్నం, కూరలు వండేందుకు



ప్రభుత్వం సరఫరా చేసిన నూతన పాత్రలను మండలంలోని 46 పాఠశాలలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నభోజన ఏజెన్సీల వారు వంట పాత్రలను శుభ్రంగా ఉంచుతూ వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత హెచ్ఎంలతో పాటు ఎమ్మార్సీ సిబ్బంది సుధాకర్, సంపత్, ఉమేష్, వెంకట్రాం, సిఆర్‌పిలు రవికుమార్, నరేష్, శోభన్‌రెడ్డి, బావుసింగ్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్టు సరికాదు

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త

ఒక్కొక్కరికి లక్షల్లో పేరుకుపోయి ఉన్న పెండింగ్ పెండింగ్ బిల్లుల చెల్లింపు కొరకు ప్రభుత్వానికి తమ గళం వినిపించేందుకు ప్రయత్నించిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం బాధాకరమని గూడూరు మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మాజీ సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించతలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌ల భర్తలను పోలీసులు ఆరోజు ఉదయమే అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల చెల్లింపుల గురించి గతంలో ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శాంతియుత ఆందోళనకు బయలుదేరుతున్న మాజీ సర్పంచ్‌లను అడ్డుకొని అరెస్టు చేయడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. పోలీసులు అదుపులోకి తీసుకున్నవారిలో రమేష్‌నాయక్‌తో పాటు బాలు, మంగీలాల్, విష్ణు, బాలు ఉన్నారు.

## విత్తనాలు వెదజల్లే వరిసాగు లాభదాయకం

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త

విత్తనాలు వెదజల్లడం ద్వారా చేపట్టే వరిసాగు రైతులకు ఎంతో లాభదాయకమని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మాలతి, ఎడిఎ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఊట్ల గ్రామంలో కెవికె, వ్యవసాయశాఖల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్షేత్ర దినోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువశాతం రైతులు నేరుగా వరి వంగడాలు వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం అభినందనీయమన్నారు. రైతులందరు ఇదే విధానం పాటించాలని కోరారు. ఈ పథకం కింద గ్రామాన్ని దత్తత తీసుకున్న తర్వాత కెవికె, వ్యవసాయశాఖ అధికారులు రైతులకు పరిచయం చేసిన నూతన వ్యవసాయసాగు పద్ధతులను ఉపయోగించి సాగు ఖర్చును తగ్గించుకోవాలని, మంచి ఆదాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె సైంటిస్టు ఇ రాంబాబు, మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్, ఎఇఓలు అలేఖ్య, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడిపై పనిముట్లు

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త



వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎంఎఎం) కింద వచ్చే ఆర్థిక సంవత్సరంలో మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయశాఖ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందజేసున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మా లిక్ తెలిపారు. ఇందుకొరకు అర్హులైన మహిళా రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసే మహిళా రైతులకు వారి పేరు మీద ఉన్న భూమి పట్టాదారు పాస్‌పుస్తకం ప్రతులు జతచేస్తూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం దరఖాస్తులు పూరించి తమ కార్యాలయంలో ఈనెల 28 వరకు అందజేయాలని కోరారు. ట్రాక్టరు పనిముట్ల కొరకు దరఖాస్తులు చేసుకునే వారు ట్రాక్టర్ ఆర్‌సి, ఆధార్‌కార్డు జిరాక్సు ప్రతులను జతచేయాలని కోరారు. మహిళా రైతుల్లో సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. మండలంలో ఈ పథకం కింద 50శాతం సబ్సిడీ మీద పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, రోటివేటర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, డిస్కహారో, బండ్ ఫార్మర్, గడ్డి కట్టలు చుట్టే యంత్రం, సీడ్ కం ఫర్టీ డ్రిల్, పవర్ టిల్లర్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, జనరల్ కోటా రిజర్వేషన్ ప్రకారం వీటిని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళా రైతులు దరఖాస్తులు అందజేయడానికి ఈనెల 28 చివరి తేదీ అని వ్యవసాయాధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యువవికాస్‌లో దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వాలి

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కొరకు ప్రభుత్వం అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస్ పథకం కింద యూనిట్ల పంపిణీలో దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. శారీరక దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, బడుగు బలహీన నిరుపేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ప్రభుత్వ సదరం క్యాంపులు రద్దు చేసినందున దివ్యాంగులు సమీప మీసేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## గుడితండాలో హచ్చమాబాయి జాతర

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త



మండలంలోని గుండెంగ శివారు గుడితండా శివారులో హచ్చమాబాయి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా గిరిజనుల ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్న శ్రీహచ్చమబాయి (లక్ష్మక్క), దస్రుసాద్, బుడియాబాపు ఉత్సవాలను ప్రతి యేటా తెలుగు సంవత్సరాది సందర్భంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈసారి కూడా ఈనెల 29 నుండి రెండు రోజుల పాటు ఈ జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసి కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈమేరకు ఆలయ కమిటి ప్రతినిధులు గురువారం గూడూరులో సదరు కరపత్రాలను ప్రదర్శించారు. 29న ఉదయం భోగ్ భండారో కార్యక్రమం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, అదేరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఆ తర్వాత బండ్లు తిరుగుడు వేడుక ఉంటుందని ఆలయ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు ధరంసోత్ కిషన్‌నాయక్, బాదావత్ నందానాయక్, ఆలయ పూజారి గుగులోతు తార్యానాయక్ తెలిపారు. భక్తులు పెద్దెత్తున ఈ జాతరకు తరలిరావాలని కోరారు. కరపత్ర ప్రదర్శన కార్యక్రమంలో ఏపూరు గ్రామానికి చెందిన నాయకుడు వాంకుడోతు భరత్‌నాయక్ పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

గూడూరు, మార్చి 27, ప్రభాతవార్త

ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదంతో అమలులోకి తేనున్న జమిలి ఎన్నికల విధానంపై బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టాలని ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నర్సింహారెడ్డి కోరారు. గూడూరులో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిజెపి దృష్టి కోణం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జమిలి ఎన్నికల విధానాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఇది రాబోయే తరాలకు గొప్ప మార్పును చూపిస్తుందన్నారు. జమిలి ఎన్నికల అవసరాన్ని ప్రతి గ్రామస్తులు గుర్తించే విధంగా ప్రజల్లో చర్చ జరగాలన్నారు.తగ్గించడం వల్ల దేశ జిడిపి బలపడుతుందని అన్నారు. రాసమల్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, రాంబాబు, శ్రీశైలం, మల్లయ్య, నాగరాజు, క్రాంతి, అనిల్, ఉపేందర్, మల్లేష్, లక్ష్మణ్, రవికుమార్, అయిలయ్య పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పాఠశాలలకు వంట పాత్రల పంపిణి

కొత్తగూడ మార్చి 27 ప్రభాతవా



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు నిర్వహించే... మధ్యాహ్న భోజనం (ఎం డి ఎం) పథకమును పటిష్టం పరచడం లో భాగంగా ప్రభుత్వం ఇటీవల భోజన కార్మికులకు వంట పాత్రలను సరఫరా చేస్తోంది. మండలంలోని 30 పాఠశాలలకు వంట సామాగ్రి మంజూరీ కాగా వాటిని గురువారం మండల విద్యా వనరుల కార్యాలయంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎం ఈ వో మాట్లాడుతూ పిల్లలకు సుచి శుభ్రత పాటిస్తూ నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు సంబంధిత ప్రధానోపాధ్యాయులు లలిత, అరుణ, సీవో సరిత, ఐ ఈ ఆర్ పి జమున, శ్రీనివాస్, సీ ఆర్ పి లు ఉపేందర్, అశోక్, మోహన్, వెంకన్న పాల్గొన్నారు

## అర్హులందరికీపట్టాదారుపాసుపుస్తకాలు

కేసముద్రం, మార్చి 27, ప్రభాతవార్త



అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ కె వీరబ్రహ్మాచారి అన్నారు. కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న భూ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన వారికి తప్పకుండా పట్టా పాసుపుస్తకాలు అందుతాయన్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వేకు రైతులందరు సహకరించి ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వేను జాగ్రత్తగా చేసి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని సర్వే అధికారులను జెసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, తహసిల్దార్ తాళ్ళూరి దామోదర్, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ దారావత్ రవి, పందుల లక్ష్మీపతి పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

కేసముద్రం, మార్చి 27, ప్రభాతవార్త

కేసముద్రం మండలం నుండి అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. తమ పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపు డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో గురువారం ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టగా మండలంలోని పలు గ్రామాల నుండి బయలు దేరిన మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత సాయంత్రం వేళ విడుదల చేసారు.



# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- దేవాదుల ఫేజ్-3 పనుల పూర్తికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- పంటలకు సాగునీరు అందించేందుకు కృషి**

**- పంప్‌హౌస్ మోటార్ల ప్రారంభకార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామల చేయడమే



ప్రభుత్వ లక్ష్యమని, ఈ రబీ సీజన్‌లోనే రైతులకు సాగునీరు అందించాలనే ఉదేశ్యంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా దేవాదుల 3వదశ పనులు పూర్తి చేసి రైతుల పంటలకు సాగునీరు అందించేందుకు మోటార్లను ప్రారంభిస్తున్నట్లు ఆయా శాఖలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు తెలిపారు. దేవన్నపేట శివారులోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ 3వ భాగంగా నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు స్విచ్ ఆన్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్‌హౌస్‌లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్‌కు సంబంధించిన ఫేజ్-1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్‌ను సందర్శించి నీటి విడుదలను పరిశీలించి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**- దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అన్నారు. పంపు హౌస్ లోని ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా సుమారు 600నుండి 650క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. దింతో స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, కొంత భాగం వర్ధన్నపేట నియోజకవర్గాలలోని పంటలకు సాగునీరు అందించవచ్చున్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం మనఅందరికీ తెలుసునని అన్నారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని



సమస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

**- ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలోనే ఫేజ్-3 పూర్తి..: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

ఇందిరమ్మ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని, ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీని ప్రారంభించుకున్నామని మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలోనే పేజ్-3 పూర్తి చేయబోతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే మొత్తం నిధులు పెట్టారని, కొద్దిపాటి నిధులతో పూర్తి చేయవచ్చున్న ఆలోచనలేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

**-చివరి ఆయకట్టు వరకు పంటలకు కాపాడాలనే పంప్‌హౌస్ మోటార్ల ప్రారంభం..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, నీటి పారుదల శాఖ ఉన్నంతాధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### పుష్కరాల పనులను పూర్తి చేయడం కోసం

# డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

**కమిటీ ద్వారా ప్రతి వారం జరుగుతున్న పుష్కర పనులను పర్యవేక్షించాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*




సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిర్ణీత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయడం కోసం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రతివారం జరుగుతున్న పుష్కరాల పనులను పర్యవేక్షి ంచాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు విఐపి పుష్కర ఘాట్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ లో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటుతో పాటు గోదావరి తీరంలో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ట్యాంకు నిర్మాణం పైపులైను ఏర్పాటు, పార్కింగ్ స్థలాల వద్ద నీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా టెంట్ సిటీ ఏర్పాటు చేయనున్నందున వివిధ పరిశ్రమల టెంట్ సిటీ ఏర్పాటు కు స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు, కరెంట్ పోల్స్ మార్చుట, ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పంచాయితి శాఖ ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అదనపు సిబ్బందిని నియమించాలని తెలిపారు. తాత్కాలిక ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులు తమ తమ పనుల వద్ద క్షేత్ర స్థాయిలో పర్యటించి ఏప్రిల్ 30 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా ప్రతి వారం సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి అధికారి నిబద్ధతతో జరుగుతున్న పనులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డిపి ఓ నారాయణరావు, సిపిఓ బాబా రావు, డిపో మేనేజర్ ఇందు తదితరులు పాల్గొన్నారు.

---

### ఆస్తి పన్నుకు వన్‌టైం సెటిల్మెంట్ పథకం

**- పన్ను వడ్డీబకాయిలపై 90శాతం రాయితీ**

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ, స్థానిక సంస్థలకు (యుఎల్‌బీ) ఆస్తి పన్నుపై 90శాతం బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకాన్ని విస్తరించిన నేపథ్యంలో ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలని గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తిపన్నుపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకునే అవకాశం ఈనెల 31వరకు మాత్రమే ఉందని, వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తిపన్ను చెల్లించే వారికి పన్నువడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90శాతం రాయితీ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించినవారికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబందించి గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తులు రాగ అందులో 3713 మంది రుసుము చెల్లించారనిఅలాగే జనగామ, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తు లు రాగ 1013 మంది ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించారని, జనగామ పరిధిలోనికి సంబందించి 3241 దరఖాస్తులు రాగ ఇప్పటి వరకు 341మంది ఎల్‌ఆర్‌ఎస్ రుసుము చెల్లించారని, ఇప్పటివరకు దాదాపు 640మందికి ప్రొసీడింగ్‌లను జారీ చేశామని, మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ రుసుము పైన 25శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియనుందని, ఈ అవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.